Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered
with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

అభినందనలు అయినా..
సంతాపం అయినా...
వ్యాపార ప్రకటన అయినా...
విషయం ఏదైనా..
అతి తక్కువ ఖర్చుతో
ఎక్కువ మందికి చేరవేసే చక్కటి వేదిక
విశాఖ సమాచారమ్
దినపత్రిక
Contact :
9100986584, 95535 74250

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 165 విశాఖపట్నం, 11 ఏప్రిల్ 2025 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## మరింత సుందరంగా
# రుషికొండ బీచ్

- పర్యాటకులకు అన్ని రకాల సమాచారం తెలిపేలా ఇన్ఫర్మేషన్ సెంటర్
- బ్లూఫ్లాగ్ ప్రమాణాలకు అనుగుణంగా సాగర్ నగర్ బీచ్ కూడా అభివృద్ధి
- అధికారులకు విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్ దిశా నిర్దేశం





**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్ :** రుషికొండ, సాగర్ నగర్ బీచ్ ల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. రుషికొండ బీచ్‌లో మరిన్ని ఆధునిక వసతులు కల్పించాలని, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్ నెలకొల్పాలని సూచించారు. సందర్శకుల సౌకర్యాలు, ఇతర సమాచారాన్ని తెలిపే విధంగా ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ నేపథ్యంలో గురువారం రుషికొండ బీచ్ ను సందర్శించిన కలెక్టర్ అక్కడ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తు కార్యాచరణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్లూఫ్లాగ్ బీచ్ లో పని చేస్తున్న సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సాగర్‌నగర్ బీచ్ ను కూడా బ్లూఫ్లాగ్ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ...(మిగతా 2లో)



# భారత్‌కు చేరుకున్న ఉగ్రవాది తహవ్వుర్ రాణా

- ఢిల్లీలో హైఅలర్ట్

**న్యూఢిల్లీ :** 26/11 ముంబై దాడుల కీలక సూత్రధారి, లష్కరే తోయిబా ఉగ్రవాది తహవ్వుర్ రాణా ఎట్టకేలకు భారత్‌కు చేరుకున్నాడు. అమెరికా నుంచి రాణాను తీసుకువచ్చిన ప్రత్యేక విమానం గురువారం మధ్యాహ్నం ఢిల్లీ పాలం ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. దీంతో దేశ రాజధాని రీజియన్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలో అడుగుపెట్టిన వెంటనే రాణాను ఎన్ఐఏ అధికారికంగా అరెస్టు చేసినట్లు సమాచారం. అనంతరం 2008 ముంబై ఉగ్రదాడి కేసు విచారిస్తున్న న్యాయమూర్తి ప్రవేశపెట్టారని, అక్కడి నుంచి తీహార్ జైలుకు తరలిస్తారని సమాచారం. పాకిస్తాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడైన తహవూర్ రాణా, 2008 ముంబై ఉగ్రవాద దాడుల్లో ప్రధాన నిందితుడిగా ...(మిగతా 2లో)

## 2028 ఒలింపిక్స్‌లో 6 జట్లతో క్రికెట్: అమెరికా ఫిక్స్



విశ్వ క్రీడా సంబరం ఒలింపిక్స్‌లో శతాబ్దకాలం తర్వాత క్రికెట్‌కు మళ్లీ చోటు దక్కింది. దాదాపు 128 ఏళ్ల తర్వాత 2028లో జరగబోయే లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ భాగం కానుంది. ఇందులో ఆరు జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు తాజాగా నిర్ణయించారు. - వివరాలు 8లో



## పాఠశాలల సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే గంటా హామీ

-7లో



## తిరుమలలో నేడు, రేపు 'తుంబురతీర్థ ముక్కోటి'

-2లో

## శ్రీ సీతారాముల కల్యాణానికి
# కోటి తలంబ్రాల సమర్పణ



**ఒంటిమిట్ట, విశాఖ సమాచారమ్:** ఒంటిమిట్టలో శుక్రవారం జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీ కృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు కళ్యాణ అప్పారావు ఆధ్వర్యంలో గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను గురువారం సమర్పించారు. మొత్తం 120 కిలోల బరువైన ఈ తలంబ్రాలను ఆలయం వద్ద సూపరింటెండెంట్ హనుమంతయ్య, అర్చకులు శ్రావణ్ కుమార్ సమక్షంలో అందించారు. ఈ తలంబ్రాల కోసం వరిని ప్రత్యేకంగా పండిరచి ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ ఢల్లీ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఎంతో భక్తిభావంతో మూడు నెలల పాటు గోటితో ఒలిచి సిద్ధం చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో 14 ఏళ్లుగా భద్రాద్రి రామునికి, మూడేళ్లుగా అయోధ్యకి, 8 ఏళ్లుగా ఒంటిమిట్ట రామునికి కల్యాణోత్సవం సందర్భంగా అంద ...(మిగతా 2లో)

### ఏర్పాట్లపై టీటీడీ ఈవో సమీక్ష



**తిరుమల :** ఒంటిమిట్టలో శుక్రవారం నిర్వహించే కోదండరామ స్వామి వారి కల్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ ఈవో జె.శ్యామల రావు వెల్లడిరచారు. కల్యాణ వేదిక ప్రాంగణంలో వివిధ శాఖల ...(మిగతా 2లో)



## ప్రశ్నించే గొంతులను
# అణచేయాలని చూస్తున్నారు

### ప్రభుత్వ తీరుపై వైఎస్ జగన్ ధ్వజం

**తాడేపల్లి, విశాఖ సమాచారమ్:** కూటమి పాలనలో రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం తో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని.. ప్రశ్నించే స్వరం ఉండకూడదనే భయానక వాతావరణం సృష్టిస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి చర్యకు ప్రతి చర్య తప్పక ఉంటుందని హెచ్చరించారు. గురువారం ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి. సంఖ్యాబలం లేకపోయినా అన్ని పదవులు ...(మిగతా 2లో)

## క్షతగాత్రుడికి హోంమంత్రి భరోసా



**పాయకరావుపేట, విశాఖ సమాచారమ్:** రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత గురువారం నియోజకవర్గంలో పర్యటించారు. నక్కపల్లి మండలం చిన్న దొడ్డుగల్లు గ్రామంలో దొంగల శ్రీను అనే బాధితుడిని పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. శ్రీను రెండు నెలల క్రితం ...(మిగతా 2లో)

## పోలీసులు అదుపులో మాజీ ఎంపీ గోరంట్ల



**గుంటూరు, విశాఖ సమాచారమ్ :** వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను గుంటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి ఎస్పీ ఆఫీసుకు తరలిస్తున్న సమయంలో పోలీసుల వాహనాలను గోరంట్ల మాధవ్ వెంబడిరచారు. దీంతో ఆయన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం అరెస్ట్ చేసే అవకాశం ఉంది. కాగా జగన్ భద్రత విషయంలో ...(మిగతా 2లో)

## శ్రీ కంచి కామకోటి విద్యాలయాల్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు



- వివరాలు 2లో..

## కాకాణికి లుకౌట్ నోటీసులు



**నెల్లూరు, విశాఖ సమాచారమ్:** వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకున్నారు. అన్ని ఎయిర్‌పోర్టులు, సీపోర్టులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. ఇప్పటికే కాకాణి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. మరోవైపు పోలీసులు మూడు సార్లు నోటీసులు ...(మిగతా 2లో)



## పైకప్పు కూలిన ఘటనలో
# 184కి చేరిన మృతులు

**శాంటో డొమింగో:** డొమినికన్ రిపబ్లిక్ రాజధాని శాంటో డొమింగోలో ఒక స్థానిక నైట్ క్లబ్ భవనం పైకప్పు కూలిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. తాజాగా మృతుల సంఖ్య 184కు చేరింది. ఇంకా శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయారు. జెట్‌సెట్ క్లబ్బులో మంగళవారం ప్రసిద్ధ మురాంగే గాయకుడు రూబీపెరెజ్ ప్రదర్శన ఇస్తున్నారు. కార్యక్రమం మొదలైన కొద్దిసేపటికే ...(మిగతా 2లో)

## అమెరికా, చైనాల మధ్య
# ముదురుతున్న వాణిజ్య యుద్ధం



**బీజింగ్:** చైనా దిగుమతులపై అమెరికా భారీగా ప్రకటించిన సుంకాల టారిఫ్‌లపై ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ తీవ్రంగా స్పందించారు. తాము చైనీయులమని.. కవ్వింపు చర్యలకు భయపడమని పేర్కొన్నారు. డ్రాగన్ దిగుమతులపై 125 శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై నింగ్ ఎక్స్ వేదికగా ఒక పోస్టు చేశారు. 'మేము చైనీయులం. కవ్వింపు చర్యలకు భయపడం. టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గం' అని పేర్కొన్నారు. దీనికి ఆమె 1953 నాటి వీడియోను పంచుకున్నారు. నాడు కొరియా యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ నాయకుడు మావో జెడాంగ్ ప్రసంగించిన వీడియో అది. అందులో 'ఈ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందో మేము నిర్ణయించలేం.. అది వాళ్ల (అమెరికా) ఇష్టం. ఇది ఎంతకాలం సాగినా మేము వెనక్కి తగ్గం. పూర్తిగా విజయం సాధించేవరకు పోరాడతాం' అని జెడాంగ్ పేర్కొన్నారు. అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతోంది. డ్రాగన్ దిగుమతులపై ఉన్న 20 శాతం సుంకాలకు అదనంగా 34 శాతం విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. బీజింగ్ చర్యపై ...(మిగతా 2లో)

# ప్రభుత్వపరంగా కళాకారులకు ప్రోత్సాహం



**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్ :** భవితబాటకు కళలు భాష్యం చెబుతాయని వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు.గురువారం ఉదయం వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభావంతుల ప్రోత్సాహ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో చోటు చేసుకుంటున్న అంశాలపై ప్రజల్లో అవగాహన కలిగించటంతో పాటు జన జాగృతికి కళలు ఎంతో తోడ్పడుతున్నాయన్నారు. విశాఖ జిల్లాలోని ప్రతిభావంతులైన ఎంతోమంది కళాకారులు ఉన్నారని ఎన్నో సందర్భాల్లో వుడా వి.ఎం.ఆర్.డి.ఏ వీరిని ప్రోత్సహించిందన్నారు ప్రభుత్వ పరముగా కళా కారులు కి తగిన సహకారం అందిస్తా మన్నారు. కళాకారుల సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ విశాఖలో ఉన్న ప్రతిభావంతులను జిల్లా యంత్రాంగం మరింతగా ప్రోత్సహించాల్సి ఉందన్నారు. గతంలో వలే స్థానిక ఉత్సవాల్లో ప్రాంతీయ కళా ప్రతిభకు తగిన ప్రోత్సాహాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. సంస్థ ప్రధాన సలహాదారులు, అంతర్జాతీయ స్థాయి కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్ మాట్లాడుతూ గతంలో వుడా ఆధ్వర్యంలో సాంస్కృతిక ఉత్సవాలకు ఒక కమిటీ ఉండేదని ఈ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభకు అవకాశాలు ఇచ్చేవారన్నారు. విశాఖ జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు క్యాలు జనార్ధన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు యాద కుమార్, నంది అవార్డు గ్రహీత శివ జ్యోతి, ప్రజాపిత బ్రహ్మకుమారీస్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి బి. కే. రామేశ్వరి, ఈ టీవీ పాడుతా తీయగా సంగీత కళాకారులు కీరవాణి ప్రసాద్, ధనుంజయ, తాళ్లపాక సందీప్, పక్కి అరుణ్ సాయి, కరెమ్ మమత తదితరులు పాల్గున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి గిరిజన జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓలేసి ప్రసాద్, 35వ వార్డ్ శానిటర్ ఇన్స్పెక్టర్ సింగూరు సత్యనారాయణ లను ప్రణవ్ గోపాల్, గంట్ల శ్రీనుబాబు ఘనంగా సత్కరించారు.

# శ్రీ కంచి కామకోటి విద్యాలయాల్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు



**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్:** శ్రీ కంచి కామకోటి పీఠాధీశ్వరులు శంకర విజయేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ చంద్ర శేఖర సరస్వతి విశ్వ మహావిద్యాలయం, సాంప్రదాయ పాఠశాల,శ్రీ శంకర సంస్కృతి పాఠశాల, శీ శంకర సరస్వతి పాఠశాల, శాస్త్ర సారణి పాఠశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల,శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి రామాయణ పాఠశాల, శ్రీ కంచి కామకోటి శంకర విద్యాలయ తదితర విద్యాసంస్థలలో నిర్వహించే వివిధ కోర్సులకు ఈ నెల 12,13, 21 తేదీలలో విశాఖపట్నం శంకరమఠంలో స్పాట్ అడ్మిషన్ లు నిర్వహిస్తున్నట్లు విశాఖపట్నం శ్రీ కంచికామకోటి శంకరమఠం అధ్యక్షుడు డాక్టర్ టీవీ రవిరాజు తెలిపారు. గురువారం విశాఖపట్నం శంకరమఠంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులమతాలతో సంబంధం లేకుండా అన్ని వర్గాలకు అతితక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందచేస్తున్న విద్యాసంస్థల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న స్పాట్ అడ్మిషన్ లను అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఆయా విద్యాసంస్థల్లో ఆరవతరగతి నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హాస్టల్ వసతి కూడా ఉందని, విద్యానంతరం ప్లేస్ మెంట్ సదుపాయం కూడా లభిస్తుందన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఎమ్ఈసీ, సీఈసీ విద్యార్థులకు జేఈఈ, నీట్, సీఏ, ఫౌండేషన్, క్లాట్ ప్రత్యేక పరీక్షల కోసం శిక్షణ కూడా లభిస్తుందన్నారు. అర్హులైన విద్యార్థులకు స్కాలర్ షిప్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. సనాతన ధర్మంలో పొందుపరచబడిన సాంప్రదాయ విలువలతో కూడిన శ్రేష్ఠమైన విద్యను విద్యార్థులకు అందించడమే శ్రీ కంచి కామకోటి పీఠాధీశ్వరులు శంకర విజయేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాసంస్థల లక్ష్యమని డాక్టర్ రవిరాజు వెల్లడిరచారు.

## క్షతగాత్రుడికి హోంమంత్రి భరోసా

(మొదటి పేజీ తరువాయి)

తాటి చెట్టు పైనుండి జారిపడి మంచానికే పరిమితమయ్యాడు. ఆ కుటుంబాన్ని హోంమంత్రి స్వయంగా పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీనుకు త్వరలో ఆపరేషన్ చేయిస్తామని భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు.

## పోలీసులు అదుపులో మాజీ ఎంపీ గోరంట్ల

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులపై మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ గురువారం ఉదయం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అలాగే మీడియా సమావేశం తర్వాత కిరణ్‌ను ఎస్పీ ఆఫీసుకు తీసుకెళ్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ఆయన.. పోలీసు వాహనాలను వెంబడిరచి కిరణ్‌ను హెచ్చరించినట్లు తెలిసింది.

## శ్రీ సీతారాముల కల్యాణానికి కోటి తలంబ్రాల సమర్పణ

(మొదటి పేజీ తరువాయి)

జేస్తున్నామని కళ్యాణ అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఏర్పాట్లపై టీటీడీ ఈవో సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు, శ్రీవారి సేవకులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. గ్యాలరీలలో ఉండే భక్తులకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేసిన కల్యాణ తలంబ్రాలు, స్వామి వారి ప్రసాదం, అన్నప్రసాదాలను క్రమపద్ధతిలో అందించాలని సూచించారు. పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వాహనాల పార్కింగ్, గ్యాలరీలోకి భక్తుల ప్రవేశం, నిష్క్రమణలో క్రమపద్ధతి పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. టీటీడీ ఆధ్వర్యంలో జిల్లా అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి సీఎం చంద్రబాబు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. స్వామి వారి మీద భక్తితో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులను ఈవో అభినందించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో సంయమనంతో ఉండాలని పోలీసులను కోరారు. గ్యాలరీల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వి.వీరబ్రహ్మం, సీవీఎస్వో హర్షవర్ధన్ రాజు, ఇతర శాఖల టిటిడి, వైఎస్సార్ కడప జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు : కిరణ్ అరెస్ట్



**విజయవాడ, విశాఖ సమాచారమ్ :** ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి భార్య వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై అధిష్టానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ నుంచి సస్పెండ్ చేసి, అరెస్ట్ కూడా చేయించింది. మహిళపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు కిరణ్ పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతడి సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా విజయవాడలోని ఇబ్రహీంపట్నం వద్ద అతడు ఉన్నట్లు గుర్తించి, అరెస్ట్ చేశారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సొంత పార్టీ వారైనా సరే ఊరుకునేది లేదని టీడీపీ ఈ చర్య ద్వారా హెచ్చరికలు జారీ చేసినట్టైంది. పోలీసుల అదుపులో ఉన్న కిరణ్ ను మంగళగిరి పీఎస్ కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో ప్రవేశ పెడతామని అధికారులు తెలియజేశారు. కాగా ఈ వ్యవహారంపై పార్టీ అధిష్టానం సీరియస్ అవడంతో కిరణ్ బహిరంగ క్షమాపణ చెప్పినప్పటికీ.. సొంత పార్టీ నేతలే కేసు నమోదు చేయించి అరెస్ట్ చేయించడం గమనార్హం.

## భారత్‌కు చేరుకున్న ఉగ్రవాది తహవ్వుర్ రాణా

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాడు. ఆ మరుసటి ఏడాది ఎఫ్‌బీఐ అతన్ని అరెస్టు చేసింది. రాణాను భారతదేశానికి అప్పగించడానికి అమెరికా సుప్రీంకోర్టు జనవరి 25, 2024న ఆమోదం తెలిపింది. అయితే ఈ కేసులో రాణా తనను తప్పుగా దోషిగా ప్రకటించారని చెప్పి రివ్యూ పిటిషన్ దాఖలు చేశాడు. కోర్టు ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. కాగా, భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో తహవ్వుర్ రాణాను భారత్‌కు అప్పగించడానికి అధ్యక్షుడు ట్రంప్ ఆమోదించారు. దీంతో ట్రంప్‌కి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ తర్వాత కూడా భారత్‌కు తరలించే అంశంపై రాణా ఊరట కోసం ప్రయత్నించినప్పటికీ.. దారులన్నీ అప్పటికే మూసుకుపోయాయి.

**రాణా కోసం బుల్లెట్‌ప్రూఫ్ వాహనం**

కాగా తహవ్వుర్ రాణా ఢిల్లీలో దిగిన వెంటనే అతన్ని తరలించేందుకు బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు మార్క్‌మ్యాన్ వాహనాన్ని సిద్ధంగా ఉంచారని సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. ఈ సాయుధ వాహనం.. ఎలాంటి దాడినైనా తట్టుకొని నిలబడగలదు. దాడుల ముప్పు పొంచి ఉన్న వ్యక్తులను తరలించేందుకు భద్రతా సంస్థలు వీటిని ఉపయోగిస్తుంటాయి. ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నాడన్న ఆరోపణలపై 2009లో అమెరికాలో అరెస్టయిన రాణాను అప్పగింత ప్రక్రియలో భాగంగా దాదాపు 16 ఏళ్లకు భారత్‌కు తీసుకువచ్చారు. ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోన్న ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నరేందర్ మన్ నియమితులయ్యారు. ముంబయి దాడి వెనక పాకిస్థాన్ నాయకుల పాత్రను నిర్ధరించే దిశగా విచారణ ఉండనుందని తెలుస్తోంది.

2008 నవంబర్ 26న ముంబైలో జరిగిన ఉగ్రవాద దాడిలో 166 మంది మరణించగా.. 239 మంది గాయపడ్డారు. ఈ దాడుల్లో కీలక పాత్ర పోషించిన పాకిస్తాన్ సంతతికి చెందిన కెనడియన్ తహవ్వుర్ రానా లష్కర్-ఎ-తోయిబా అనే ఉగ్రవాద సంస్థకు సహాయం చేసినట్లు, డేవిడ్ కోల్మన్ హెడ్లీ అనే మరో కుట్రదారుడికి ముంబైలో గూఢచర్యానికి సహకరించినట్లు భారత జాతీయ దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ తహవ్వుర్ రానా తరుపున వాదించేందుకు నరేందర్ మన్ అనే అడ్వొకేట్‌ను మూడు సంవత్సరాల పాటు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించింది. దీంతో అతను ఈ కేసును ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి తరుపున వాదిస్తారు. కాగా ముంబయి పేలుళ్ల కేసు నిందితుడు తహవ్వుర్ అప్పగింత భారత్‌కు అతిపెద్ద దౌత్య విజయంగా కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు.

## ప్రశ్నించే గొంతులను అణచేయాలని చూస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

తమకే కావాలని చంద్రబాబు నాయుడు అధికార అహంకారం చూపుతున్నారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికలు మొన్ననే 57 చోట్ల జరిగాయి. గెలిచే వాతావరణం లేక 7 చోట్ల ఎన్నికలను చంద్రబాబు వాయిదా వేయించారు. 50 చోట్ల ఎన్నిక జరిగితే 39 చోట్ల వైఎస్సార్‌సీపీనే గెలిచింది. పార్టీ శ్రేణులు, నాయకులు తెగింపుతో గట్టిగా నిలబడి విజయం సాధించారు. అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ స్వీప్ చేసింది. అలాంటి చోట్ల బలం లేకపోయినా చంద్రబాబు అధికార అహంకారం చూపారు. పోలీసులను వాచ్‌మెన్లకంటే ఘోరంగా వాడుకున్నారు. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో 10కి 9 చోట్ల గెలిచాం. మరి అక్కడ గెలవాల్సింది వైసీపీ కదా?. అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ బెదిరించారు. టీడీపీకి అను కూలంగా ఓటేయమని బెదిరించారు. మన పార్టీ ఎంపీటీసీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే మన పార్టీ జిల్లా అధ్యక్షురాలి మీద, ఇన్‌ఛార్జిమీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరఫున యాక్టివ్‌గా ఉన్న లింగమయ్యను హత్యచేశారు. ఈ మాదిరిగా చేయాల్సిన అవసరం ఏముంది? అని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు భయపెట్టే ప్రయత్నాలు ఎక్కువ చేస్తాడు. కాబట్టి మనం అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి కర్నూలు కేడర్‌ను ఉద్దేశించి జగన్ అన్నారు.

## కాకాణికి లుకౌట్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చినా ఆయన విచారణకు హాజరు కాలేదు. 12 రోజులుగా కాకాణి, మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వీరి ఆచూకీ కోసం ఎస్పీ కృష్ణకాంత్ నేతృత్వంలో 6 పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ముమ్మరంగా గాలిస్తున్నాయి. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఇప్పటికే క్వార్ట్జ్ అక్రమ తరలింపు, అట్రాసిటీ, పోలీసులను దూషించిన కేసులను నమోదు చేశారు. తన అనుచరులతో కలిసి విదేశాలకు కలిసి రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్ట్జ్ ఎగుమతి చేసినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో విదేశాల నుంచి పెద్దమొత్తాల్లో నగదు బదిలీపై పూర్తిస్థాయిలో పోలీసులు ఆరా తీస్తున్నారు. పేలుడు పదార్థాలు సరఫరా చేసిన కంపెనీలు, కొన్న వ్యక్తులు, వినియోగంపైనా దర్యాప్తు చేస్తున్నారు.

## పైకప్పు కూలిన ఘటనలో 184కి చేరిన మృతులు

(మొదటి పేజీ తరువాయి)

భవంతిపై నుంచి పొడి రాలడం ప్రారంభమైంది. కొద్దిసేపటికే పైకప్పు కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 184 మంది మృతిచెందగా.. అనేకమంది గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని బయటకు తీసేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నించారు. మృతుల్లో 54 మందిని గుర్తించగా.. వారిలో 28 మంది మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతి చెందిన వారిలో మురాంగే గాయకుడు రూబీపెరెజ్ కూడా ఉన్నారు. ఆయన మృతదేహాన్ని బుధవారం కనుగొన్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలాఉండగా.. తమ ఆత్మీయుల మృతదేహాలను త్వరగా తమకు అప్పగించాలని బాధితులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ ఘటన జరిగి రోజులు గడుస్తున్నా సహాయక చర్యలు నెమ్మదిగా సాగడంపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అయితే, బాధితులు స్థిమితంగా ఉండాలని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అక్కడి అధికారులు అభ్యర్థిస్తున్నారు.

## అమెరికా, చైనాల మధ్య ముదురుతున్న వాణిజ్య యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ట్రంప్ భగ్గుమన్నారు. చైనాకు డెడ్‌లైన్ పెట్టి.. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేదంటే 104 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. ఈ బెదిరింపుల నేపథ్యంలో అమెరికా ఉత్పత్తులపై 84 శాతం సుంకం విధిస్తున్నట్లు బీజింగ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో చైనాపై మరో 50 శాతం కలిపి మొత్తంగా 125 శాతం టారిఫ్‌ను విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇదిలాఉండగా.. ఇటీవల పలు దేశాలపై విధించిన సుంకాలపై ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. 90 రోజుల పాటు ఆయా టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అయితే, వాటిపై 10 శాతం సుంకాలు మాత్రం అమల్లో ఉంటాయన్నారు.

## తిరుమలలో నేడు, రేపు 'తుంబురతీర్థ ముక్కోటి'

**తిరుమల, విశాఖ సమాచారమ్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో ఏప్రిల్ 11, 12 తేదీల్లో (రెండు రోజుల పాటు) 'తుంబురతీర్థ ముక్కోటి' జరగనుంది. ఇందుకు తిరుమల తిరుపతి దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది. తుంబురతీర్థ ముక్కోటికి వచ్చే భక్తులను పాపవినాశనం నుంచి తిరుమలకు అనుమతించనున్నట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడిరచారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తామని అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చేందుకు అవకాశం ఉన్నందున తిరుమల- పాపవినాశనం మార్గంలో ప్రైవేటు వాహనాలకు అనుమతి నిలిపివేశామని తితిదే అధికారులు తెలిపారు. తుంబురతీర్థ ముక్కోటికి భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా వెళ్లాలని సూచించారు. పాపవి నాశనం జలాశయం వద్ద భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ సరఫరా చేయనున్నట్లు చెప్పారు. తుంబురతీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉన్నందున వృద్ధులు, గుండె, శ్వాస సంబంధిత సమస్యలున్న వారికి అనుమతి లేదని తితిదే స్పష్టం చేసింది. పౌర్ణమి సందర్భంగా తుంబురుతీర్థంలో పుణ్యస్నానాలు చేస్తే అంతా శుభం కలుగుతుందని



భక్తకోటి విశ్వాసం.

**తుంబురు తీర్థమంటే..**

తిరుమలకు ఉత్తర దిక్కులో 16 కి.మీ. దూరంలో అటవీ ప్రాంతంలో ఉంటుందీ క్షేత్రం. ఒక ప్రళయకాలంలో తుంబురుడనే గంధర్వుడు ఈ తీర్థంలో మునగడంతో పునీతుడయ్యాడు. ప్రళయానికి గుర్తుగా ఇక్కడ కొండ చీలి ఉంటుంది. అక్కడే తుంబురతీర్థం ఉంటుంది.

**వైభవంగా శ్రీవారి వసంతోత్సవాలు**

తిరుమలలో శ్రీవారి వసంతోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వసంతోత్సవాల్లో భాగంగా ఆలయం నుంచి ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని ఊరేగించారు. మాడవీధుల మీదుగా వసంత మండపానికి ఉత్సవర్లను తీసుకొచ్చారు. వసంత మండపంలో ఉత్సవర్లకు అర్చకులు అభిషేకాలు నిర్వహించారు.

## మరింత సుందరంగా రుషికొండ బీచ్

(మొదటి పేజీ తరువాయి)

రుషికొండ బీచ్‌లో మెరైన్ టవర్ పునరుద్ధరణ, మెట్ల నిర్మాణం, లైటింగ్ ఏర్పాటు, శౌచాలయాల నిర్మాణం, ఆక్రమణల తొలగింపు, నీటి సరఫరా వ్యవస్థ వంటి పెండింగ్ పనుల పురోగతిని సమీక్షించిన ఆయన వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం**

పరిశుభ్రత చర్యలను పక్కాగా చేపట్టాలని, చెత్తను వేరుచేసే విధానాన్ని ప్రోత్సహించడానికి, చెత్త బుట్టలపై ఎరుపు, ఆకుపచ్చ రంగుల స్టిక్కర్లను అతికించాలని, బీచ్ మెట్ల వెంబడి అందంగా కనిపించేలా తోట కుండీలు (పాట్స్) ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులకు సూచించారు. సందర్శకుల నుంచి వచ్చే ఫిర్యాదులతో పాటు, వారి విలువైన సలహాలు, సూచనలు, అభిప్రాయాలను స్వీకరించడానికి ప్రస్తుతం ఉన్న కంప్లెయింట్ బాక్స్ ను 'సలహాలు - అభిప్రాయాలు' బాక్స్ గా మార్చాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. మొక్కలను పరిరక్షించడానికి వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, వాటి ప్రాముఖ్యతను తెలియజేసేలా సూచిక బోర్డులను చెప్పారు. ఈత నిషేధిత ప్రాంతాలను స్పష్టంగా గుర్తించేలా సూచికలను ఏర్పాటు చేయలన్నారు. సందర్శకులు సేద తీరడానికి అనువుగా వెదురుతో చేసిన బెంచీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని చెప్పారు. రెండో లైఫ్‌గార్డ్ టవర్‌కు అవసరమైన పరికరాలను సమకూర్చాలని, లైఫ్‌గార్డ్‌లు బీచ్‌ను బాగా గమనించడానికి వీలుగా వారికి ఎత్తైన కుర్చీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జి డబ్ల్యూ టి పి (గ్రే వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. అన్ని అంశాలను, సంఘటనలను పొందుపరిచేలా ప్రత్యేక రిజిస్టర్‌ను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రాంతీయ సంచాలకులు, కార్యనిర్వహణ అధికారి జగదీశ్, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుధాసాగర్, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విద్యుత్, మత్స్య, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల భవిత కేంద్రానికి విలువైన మెటీరియల్ అందజేత



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** పరవాడ భవిత కేంద్రంలో దివ్యాంగులకు పి.వై నాయుడు అండ్ కో.కంపెనీ వారు 25 వేలు రూ ..విలువైన వస్తువులు ప్రింటర్, ఫిజియోథెరపీ మెటీరియల్ ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాసరావు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు చేతుల మీదుగా గురువారం భవిత ఉపాధ్యాయులకు అందజేశారు. మండల విద్యాశాఖ అధికారిని సాయి శైలజ భవిత కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పైలా రామచంద్రరావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు, సిహెచ్ కనకారావు, వార్డ్ మెంబర్ పైలా హరీష్, పైలా వెంకట్రావు, తెలు రమణాజీ భవిత ఉపాధ్యాయులు టీ కుమారి, రాంకీ హెచ్ ఆర్ గిరిధర్ పక్షి, శ్రీకాంత్, జి శ్రీనివాసరావు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు ప్రకటన నెం. VSKP-ELG-TL-AC-25-26-1, తేది: 07.04.2025
పని పేరు: LHB టైపు ఏ.సి కోచ్‌లలో హీటర్ కాంటాక్టర్‌తోటి MPCB మరియు ఇంటర్ లాకింగ్ IT యొక్క సప్లయి, ఇన్‌స్టలేషన్ / మోడిఫికేషన్ మరియు కమీషనింగ్ చేయుట.
టెండరు విలువ: ₹ 8,34,880/-, బిడ్ సెక్యూరిటీ: ₹ 16,700/-. పూర్తి చేయు కాలం: 120 రోజులు.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 06.05.2025న 1330 గంటలు. టెండరు తెరచు తేదీ & సమయం: 06.05.2025న 1600 గంటలు.
టెండరు డాక్యుమెంట్లు పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్ www.ireps.gov.in.
ఏదైన జారీ చేసిన సవరణ కొరకు టెండరుదారులు వెబ్‌సైట్ గమనించగలరు.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (G) వాల్తేరు
PR-23/Q/25-26

# అనకాపల్లిలో చిరుజల్లులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** వేసవి ఎండలకు విలవిలలాడుతున్న పట్టణ ప్రజలకు గురువారం సాయంత్రం కురిసినవర్షం కాసింత ఊరట నిచ్చింది. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఆకాశం మేఘావృతమై వీచిన చల్లని గాలులకు వాతావరణం ప్రశాంతంగా చల్లగా మారింది. వరుణ దేవుని కటాక్షంతో కురిసిన చిరుజల్లులు ప్రజలకు ఉపశమనం కలిగించాయి.

# పోలీసుల అమ్ములపొదిలో డ్రోనాస్త్రం..!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** నగరంలో నేరాలను నియంత్రించేందుకు పోలీసు యంత్రాంగం అత్యాధునిక డ్రోన్‌లను ఉపయోగించడానికి సిద్ధమైంది. ఇప్పటికే సిబ్బందికి ప్రత్యేకంగా తర్ఫీదు ఇచ్చి రంగంలోకి దించారు. నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో ఆరు డ్రోన్‌లు ఉండగా, వాటిలో రెండింటికి 'నైట్ విజన్' కెమెరాలు ఉన్నాయి. వీటితో రాత్రి వేళల్లో కూడా నిఘా పెట్టవచ్చు. తద్వారా పోలీసులకు క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందో ఇట్టే తెలిసిపోతుంది.

**ఒక్కో దాని ఖరీదు రూ.9లక్షలు**

నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో బీచ్‌రోడ్డు ఇతర శివారు ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో నిఘాకు డ్రోన్‌లను ఉపయోగించాలని నిర్ణయించారు. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు నగర పోలీసులకు ఇటీవల ఆరు డ్రోన్‌లను సమకూర్చాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వీటి ధర ఒక్కోటి సుమారు రూ.9లక్షల వరకు ఉంటుందని అంచనా.

పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఆరు సబ్‌డివిజన్లకు వీటిని కేటాయించారు. నిర్వహణ కోసం ప్రతి స్టేషన్ నుంచి శాంతిభద్రతల విభాగానికి చెందిన ఇద్దరు సిబ్బందిని నియమించారు. వీరితోపాటు క్రైమ్, ట్రాఫిక్ విభాగానికి చెందిన సిబ్బంది మొత్తం 60 మందిని గుర్తించి డ్రోన్ల వినియోగంపై శిక్షణ ఇచ్చారు.

**4కి.మీ. పరిధి వరకు పర్యవేక్షణ**

డ్రోన్ కెమెరాను గాలిలోకి ఎగురవేసిన తర్వాత 4 కి.మి. విస్తీర్ణం వరకు పనిచేస్తుంది. ఆ పరిధిలో ఎవరెవరు ఏమి చేస్తున్నారనేది పర్యవేక్షిస్తూ ఫొటోలు, వీడియోలను తీస్తూ వాటిని ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పంపిస్తాయి. ఏదైనా ప్రాంతంలో అనుమానితులను గుర్తిస్తే డ్రోన్‌లోని ట్రాకర్ ఆప్షన్ ద్వారా అనుమానితుడు ఎటు వెళ్తే అటు 3 కి.మీ. వరకు అనుసరించేలా చేయవచ్చు.

చీకటిలో కూడా దృశ్యం స్పష్టంగా కనిపించడానికి లైట్ వేసి రికార్డింగ్ చేయవచ్చు. ఇందులోని లేజర్‌లై సదుపాయం ద్వారా రాత్రి సమయంలో కూడా నిందితుడిని గుర్తించవచ్చు.

**కమాండ్ కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం**

డ్రోన్‌లు పోలీసు కమిషనరేట్లోని కమాండ్ కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం చేసి ఉంటాయి. ఇక్కడి నుంచే వాటికి అవసరమైన సూచనలు చేసే అవకాశం ఉంది. రియల్ టైమ్ మోనటరింగ్ సదుపాయంతో సభలు, సమావేశాలు జరిగిన సమయంలో 4 కి.మీ. పరిధిలో ఏమి జరుగుతుందనేది కంట్రోల్ రూమ్ నుంచే పర్యవేక్షించవచ్చు. ప్రస్తుతం శివారు ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం తాగుతున్న వారిని గుర్తిస్తున్నారు. ఇలా వారం రోజుల్లో 220 మందికిపైగా గుర్తించారు.

**డ్రోన్‌లోని సదుపాయాలు ఇవీ..**

హెచ్చరికలు, సూచనల జారీ కోసం లౌడ్ స్పీకర్ - దృశ్య స్పష్టతకు కెమెరాలో 10× ఆప్టికల్‌జూమ్, 112× డిజిటల్ జూమ్ సదుపాయం.

45 నిమిషాలకుపైగా ఎగిరే సామర్థ్యం - నిందితుల గుర్తింపు, పోల్చడం, కనిపెట్టడం అనే ఐచ్ఛికాలు.

# నర్సీపట్నం ట్యాంక్‌బండ్‌ను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం : చింతకాయల విజయ్



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-** మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో 6వ, 7వ, 9వ వార్డుల్లో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి సంబంధించిన 7 పనులకు గురువారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ వరుసగా నాలుగో రోజు కూడా పాల్గొన్నారు. ప్రతి వార్డులో స్థానిక మహిళలు హారతులతో స్వాగతం పలకడం విశేషంగా నిలిచింది. వార్డు వాసులు పెద్దఎత్తున హాజరై అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు.

మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏడవ వార్డు శంకుస్థాపన అనంతరం చింతకాయల విజయ్ మాట్లాడుతూ, ఏడవ వార్డు తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని పేర్కొన్నారు. మూడు వార్డుల కలిపి సుమారు రూ.54 లక్షల విలువైన పనులకు నిధులు కేటాయించామని, ఒక్క ఏడవ వార్డులోని ఒకే ఒక్క రోడ్డుకు రూ.46 లక్షలు కేటాయించామని, త్వరలోనే అక్కడ కూడా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో కొబ్బరికాయ కొట్టే కార్యక్రమాలకే పరిమితమైందని, కానీ తమ ప్రభుత్వం కొబ్బరికాయ కొట్టిన ప్రతీ పనిని పూర్తి చేస్తుందని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గత 8 నెలల కాలంలో రూ.20 కోట్లు అభివృద్ధి నిధులు తీసుకొచ్చారని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ఖాళీ స్థలాలు చెత్తతో నిండిపోయి డంపింగ్ యార్డుల్లా మారుతున్నాయని, వర్షాకాలంలో వాటిలో నీరు నిలిచి చెరువుల్లా తయారవుతున్నాయని తెలిపారు. దీనివల్ల పక్కన నివసించే ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, స్థల యజమానులకు మున్సిపాలిటీ తరఫున నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. నర్సీపట్నం ట్యాంక్‌బండ్‌ను ఒక పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయనున్నట్లు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు ఇన్‌ఛార్జ్ మార్కెట్ రాజా, మల్ల నాగేశ్వరరావు, సూరిబాబు, 7వ వార్డు కౌన్సిలర్ రావాడ లక్ష్మి, రావాడ నాయుడు, ఇతర వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాలింకి రాము 10వ సారి రక్తదానం



**నిడదవోలు, (విశాఖ సమాచారమ్):-** దళిత ఉద్యమ నేత గాలింకి రాము 10వ సారి రక్తదానం చేసి పలువురి అభినందనలు పొందారు. తూర్పుగోదావరి జిల్లా బొమ్మూరు గ్రాములో దళిత జాతి మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఎమ్మార్పీఎస్ తూర్పుగోదావరి జిల్లా నాయకుల సమక్షంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించిన కార్యక్రమం లో నిడదవోలు నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ గాలింకి రాము మాదిగ 10వ సారి రక్త దానం చేశారు . సామజిక ఉద్యమాలే కాకుండా సామాజిక సేవా రంగాలలో ముందుండే గొప్ప మనసున్న నాయకుడు గాలింకి రాము మాదిగ అని జిల్లా నాయకులు అభినందించారు.

# భోజన సౌకర్యం మెరుగు పర్చాలి

- పూర్తి స్థాయిలో డాక్టర్లను నియమించాలి
- శానటరి, సెక్యూరిటి సిబ్బందికి కనీష వేతనాలు అమలు చేయాలి పెండింగ్ జీతాలు చెల్లించాలి



**కె,కోటపాడు, (విశాఖ సమాచారమ్):-** 50 పడకల ఆసు పత్రిలో భోజన సౌకర్యం మేరుగు పర్చి పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించి శానటరి సెక్యూరిటీ సిబ్బందికి కనీష వేతనాలు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న రైతు సంఘం జిల్లా కోశాధికారి గండినాయన్ బాబు సిఐటియు మండల కార్యదర్శి ఇర్లేనాయుడుబాబు గీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి యర్రాదేముడు తదితరులు గురువారం కోటపాడు 50 పడకల ఆసుపత్రిని పరిశీలించి సూపర్ డెంట్ డాక్టర్ శ్రీలక్ష్మిని రోగులను సమస్యలు అడిగి తెలుసు కున్నారు అనంతరం వారు మాట్లాడారు,రోజుకి ఫేసెంట్ ఒక్క ఒక్కరికీ ప్రభుత్వ వంద రూపాయలు ఇస్తుందని దీనికి సరిపడా నాన్యమైన బోజనం పెట్టడం లెదన్నారు రోగులు అత్యధిక మంది ఇంటి నుండి బోజనాలు తెచ్చు కుంటున్నారని వారి పేర్లు వ్రాసుకోని కాంట్రాక్టర్లు బిల్లులు చేసుకున్నట్లు కొంతమంది రోగులు సిపిఎం నాయకులు దృష్టి కి తీసుకు వచ్చారని తెలిపారు,చిన్న పిల్లలు డాక్టరు,ఎముకల డాక్టరు జనరల్ మేడిషన్ డాక్టర్లు లేరని దీనివలన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, దీంతో పాటు పర్మినెంట్ స్టాఫ్ నర్సులు కోరత తీవ్రంగా ఉందన్నారు శానటరి వర్క్ కు సెక్యూరిటీ గార్డులకు మూడు నేలలు నుండి జీతాలు ఇవ్వక పోవడం కనీస వేతనాలు ఇవ్వక పోవడం దుర్మర్గ మన్నారు, ఈఏరియా అతిపెద్ద ఆసుపత్రి ముఖ్యమైన ఆసుపత్రి ఇదేనని తెలిపారు దీన్ని అన్ని రకాలుగా అబివృద్ధి చేయవలసిన ప్రభుత్వ ఆసుపత్రిలో కనీష సేవలను విస్మరించి ప్రవేటు కార్పొరేట్ వైద్యం వైపు పురుగోలుపు తుందని తెలిపారు,వెంటనే ఆసుపత్రి అబివృద్ధికి ప్రభుత్వ తోడ్పడాలని పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాలని బోజన సౌకర్యం మేరు పర్చాలని శానటరి సెక్యూరిటీ సిబ్బందికి కనిష వేతనాలు చేల్లించి పెండింగ్ జీతాలు చేల్లింపులు చేయాలని వారు డిమాండ్ చేసారు.

# జర్నలిస్టులకు మెడిటేషన్ కార్యక్రమం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జర్నలిస్టులు అందరికీ పని ఒత్తిడి , మానసిక ఒత్తిడి వలన కలిగే ఆందోళన నుండి రాజ యోగా మెడిటేషన్ ద్వారా రిలాక్సేషన్ కోసం ఒక గంట కార్యక్రమము బ్రహ్మా కుమారిస్ ద్వారా నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమము ఏప్రిల్ 11వ తేదీ శుక్రవారం నాడు ఉదయము 10 గంటల నుండి 12:30 గంటల వరకు 4 వ టౌన్ పోలీస్ స్టేషన్ బ్యాక్ సైడ్ సిందూర ఫంక్షన్ హాల్ నుదు జరుగుతుంది అని నిర్వాహకులు తెలియజేశారు. మానసిక ఒత్తిడిని ఆందోళనను తొలగించుకునేందుకు కొన్ని ఉపాయాలను మరియు వేసవికాలంలో వచ్చే వడదెబ్బలనుండి రక్షించుకునేందుకు కొన్ని డాక్టర్ సలహాల మేరకు కొన్ని ఉపాయలు తెలియజేయడం జరుగుతుంది. విశాఖపట్నంలోని జర్నలిస్టులు అందరికీ ఈ కార్యక్రమానికి ఆహ్వానం తెలుపుతూ 12:30 గంటల నుంచి మేము మీకు భోజనాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది . మీరందరూ స్వీకరించి వెళ్ళవలసిందిగా కోరుతున్నాము ఈ లాభాన్ని ప్రతి ఒక్క జర్నలిస్టులు తీసుకోవాలని కోరుకుంటూ ఈశ్వరీయ సేవలో బ్రహ్మకుమారిస్ రామేశ్వరి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# డి.ఎస్.సి. ఉచిత శిక్షణకు ధరఖాస్తులు ఆహ్వానం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** డి.ఎస్.సి. ఉచిత శిక్షణ కొరకు జిల్లాకు చెందిన బిసి, ఎస్ సి, ఎస్ టి, ఇబిసి అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు సాధికారత అధికారిణి కె.రాజేశ్వరి తెలిపారు. గురువారం ఒక ప్రకటన విడుదలచేస్తూ సంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశముల మేరకు అనకాపల్లి జిల్లాలో అర్హతగల బిసి మరియు ఎస్ సి, ఎస్ టి, ఇబిసి విద్యార్థులకు మెగా డిఎస్ సి పరీక్ష కోసం ఉచిత ఆన్లైన్ కోచింగ్ అతిత్వరలో అందించబడుతుందని తెలియజేసారు. మెగా డిఎస్సి పరీక్ష కోసం ఉచిత ఆన్లైన్ కోచింగ్ తీసుకోవడానికి టెట్ అర్హత సాధించిన ఆసక్తిగల మరియు అర్హులైన బిసి, ఎస్సి, ఎస్టి, ఇబిసి అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరడమైనదన్నారు.అభ్యర్థులు వారి కుల ధృవీకరణ పత్రం, నేటివిటీ సర్టిఫికేట్, ఆదాయ ధృవీకరణ పత్రం, మరియు టెట్ పరీక్షలో అర్హత సాధించినందుకు రుజువు వంటి అవసరమైన పత్రాలను జతపరచిన దరఖాస్తును వెనుకబడిన తరగతుల సంక్షేమం & సాధికారత అధికారి కార్యాలయము, ఇంటినెంబర్ 10-06-31/7, రఘురామ కాలనీ, సర్వేపల్లి రాధా కృష్ణన్ జూనియర్ కాలేజీ స్ట్రీట్, అనకాపల్లి జిల్లా కి సమర్పించాలని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను అందించే ఏజెన్సీకి సమర్పించాల్సిన తేదీ, ఆన్లైన్ కోచింగ్, ఆన్లైన్ కోచింగ్ ప్రారంభించు తేదీ, కోచింగ్ వ్యవధి మొదలైన వాటికి సంబంధించిన వివరాలు త్వరలో తెలియజేయబడతాయని, కావున అర్హత/ఆసక్తి కలిగిన బిసి, ఎస్సి, ఎస్టి, ఇబిసి వర్గాలకు చెందిన అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవలసిందిగాను, ఇతర వివరములకై 9885845743, 9494978777 నందు సంప్రదించవలసినదిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం & సాధికారత అధికారిణి ప్రకటన ద్వారా కోరారు.

# గ్రామీణ పేదల పొట్ట గొడుతున్న కేంద్ర ప్రభుత్వం



**వి.మాడుగుల (విశాఖ సమాచారమ్):-** కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలు పొట్ట కొడుతుందని సిపిఎం నాయకులు అన్నారు. గురువారం సిపిఎం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామి కూలీలు పొట్ట గోడుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి పేర్కొన్నారు.కేంద్ర నుండి ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సింది రూ.2,030 కోట్లు వెంటనే చేల్లించాలని డిమాండ్ చేసారు, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఈ ఏడాది మార్చి 21 నాటికి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రాలకు రావలసిన బకాయి అక్షరాల రూ.26 వేలకోట్లుబకాయిలు ఉన్నాయని.అందులో ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన బకాయి రూ.2,030 కోట్లుఅని తెలిపారు. ఈ మొత్తంలో కార్మికుల వేతనాల కింద రూ.1,5277.0 కోట్లు, సామాగ్రి, పాలనా పరమైన ఖర్చుల కింద రూ.10,820.23 కోట్లు ఇవ్వాల్సివుందని తెలిపారు కూలీలు బకాయిలు గురించి ఎప్పుడు అందోళన చేసిన, రాష్ట్రాలు ఇంకా పద్దులు సమర్పించలేదని సాకులు చెబుతూ కేంద్ర ప్రభుత్వం ఈ విషయానికి సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటోందని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడానికి బదులుగా కేంద్రం చెల్లింపులను నిలుపు చేస్తోందని దీనివల్ల గ్రామీణ కార్మికుల జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటోందిఅన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మొత్తం రాష్ట్రాలకు కేంద్రం చెల్లించాల్సిన బకాయిలు 26,097.23 కోట్లుగా వుందని అన్నారు బిజెపి పాలిత 'డబుల్ ఇంజన్' రాష్ట్రాల్లో కూడా పెద్ద మొత్తాల్లోనే బకాయిలు పెండింగ్‌లో వున్నాయని ఆ రాష్ట్రాలు కూడా ఇంకా పద్దులు అంద చేయలేదనే వాదననే కేంద్ర ప్రభుత్వం చేస్తుందా లేదా అన్నదే ఇక్కడ కీలకమైన ప్రశ్న అన్నారు, ఇంత పెద్ద మొత్తాలను విడుదల చేయడంలో ఇలా జాప్యం చేస్తుందని తెలిపారు దీని వల్ల ఉపాధి హమి కూలీలు సకాలంలో వేతనాలు చెల్లింపులు లేక తీవ్రంగా ప్రబావం చూపుతుందని తెలిపారు ఫలితంగా గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులకు ఆటంకం కలుగుతోందని అన్నారు నిరుపేదలైన గ్రామీణ కూలీల వేతనాలను ఇలా నిలుపుచేయడమనేది పెద్ద సవాలుగా మారుతోందని అగ్రహం వ్యక్తం చేశారు భారతదేశం ఆర్థిక అగ్రశక్తిగా ఆవిర్భవిస్తోందని కేంద్ర ప్రభుత్వం ఒక పక్క గొప్పలు చెప్పుకుంటోందని. కానీ, మరోపక్క కోట్ల మంది పేద కూలీలకు జీవనాడిగా వున్న గ్రామీణ ఉపాధి హామీ పనులకు అవసరమైన నిధులను కూడా విడుదల చేయడంలో విఫలమవుతోందని తెలిపారు. 'ఉపాధి' చట్టాన్ని దెబ్బ తీయాలనే ఇలా వేతనాల చెల్లింపులను ఉద్దేశ్యపూర్వకంగా మోడీ ప్రభుత్వం జాప్యం చేస్తోందని తెలిపారు, ఈఅంశంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించి,కూలిలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వాలని వెంటనే బకాయిలు చేల్లించాలని వారు డిమాండ్ చేసారు.

# ఫైబర్‌నెట్.. సేవలు ఫట్

## విశాఖలో ప్రధాన కార్యాలయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఫైబర్ కనెక్షన్ ఎప్పుడు పనిచేస్తుందో? ఎప్పుడు ఆగిపోతుందో? తెలియదు. సాంకేతిక సిబ్బంది అందుబాటులో ఉన్నారా? లేదా? వినియోగదారులు ఫోన్లు చేసి అడుగుతున్నారు? ఎప్పుడు వస్తుందో? దయచేసి చెప్పండి ఇదే విషయం వారికి నచ్చచెబుతాం. కొందరు ఫోన్ చేసి మండిపడుతున్నారు.

**ఇది మాడుగుల కేబుల్ నిర్వాహకుడు వాట్సాప్ గ్రూప్‌లో పెట్టిన సందేశం**

రెండు నెలలుగా క్షేత్రస్థాయి సిబ్బందికి వేతనాలు ఇవ్వలేదు. రాకపోకలు సాగించడానికి కనీసం ఛార్జీలను సైతం చెల్లించడం లేదు. అందుకే ఎటువంటి సమస్య ఎదురైనా వారు పట్టించుకోవడంలేదు. కేబుల్ సేవలు ఎప్పుడు పనిచేస్తాయో? చెప్పే వారు లేరు. ఇదే విషయాన్ని వినియోగదారులకు తెలియజేయండి.

**ఇది మరో ఆపరేటర్ ఆవేదన**

జిల్లాలో ఫైబర్ సేవలు అధ్వానంగా మారాయి. వైకాపా ప్రభుత్వం అయిదేళ్ల ఈ సేవలను నిర్లక్ష్యం చేసింది. విశాఖ జిల్లాలో 95 వేల మంది వినియోగదారులు అవస్థలకు గురవుతున్నారు. సామాన్యులకు సైతం అంతర్జాలం అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ఫైబర్‌నెట్ సేవలను ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించింది. కేవలం రూ. 250లకే అన్ని ప్రైవేటు టీవీ ఛానళ్లతో పాటు 10 ఎంబీపీఎస్ వేగంతో పరిమితి లేని అంతర్జాలం అందించింది. తక్కువ ధరకే టీవీ, నెట్ అందుబాటులోకి రావడంతో పల్లె జనాలు, విద్యార్థులు ఈ కనెక్షన్లు పొందడానికి ఉత్సాహం చూపారు. ఫైబర్ నెట్ ధరలు ప్రైవేటు సంస్థల కంటే తక్కువగా ఉండడం, నెట్‌తోపాటు టీవీ ఛానళ్లు రావడంతో దీనిని పొందడానికి పట్టణ, గ్రామీణ ప్రజలు ఆసక్తి చూపించారు. కొత్త కనెక్షన్లు ఇవ్వాలని కేబుల్ ఆపరేటర్లను కోరుతున్నా ఇప్పుడు ఉన్నవారికే సేవలు అందించలేకపోతున్నామని ఆపరేటర్లు చేతులెత్తేస్తున్నారు.

ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరు: సేవలపై ఎన్నిసార్లు చెప్పినా ఉపయోగం లేదు. ఎప్పుడు వస్తుందో? ఎప్పుడుపోతుందో? తెలియడంలేదు. వినియోగదారుల నుంచి ప్రతినెల డబ్బులు వసూళ్లు చేస్తున్నామే తప్ప పూర్తిస్థాయిలో సేవలు అందించలేకపోతున్నాం. కష్టమర్‌కేర్ ఫోన్ చేసినా ప్రయోజనం లేదు. గతంలో వచ్చే ఉచిత ఛానెల్లు ఇప్పుడు రావడంలేదు.

# సచివాలయంలో జగన్ టీషర్ట్‌లు

**పట్టాభిపురం, నగరపాలక సంస్థ:** ప్రభుత్వ సచివాలయాల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి టీషర్ట్‌లు ఉండడంపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరులో పొన్నూరు రోడ్డులోని సాయిబాబాకాలనీ ప్రధాన రహదారిలో ఉన్న 50, 51 సచివాలయంలో బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సచివాలయంలో జగన్ టీషర్ట్‌లు ఉండడం గమనించిన ఎమ్మెల్యే నసీర్.. ఇది వైకాపా కార్యాలయమా.. ప్రభుత్వ కార్యాలయమా.. అని మండిపడ్డారు. దీనికి అక్కడ సిబ్బంది స్పందిస్తూ ఇవి ఆడుదాం.. ఆంధ్రా టీషర్ట్‌లని.. వాటిని బల్లలు తుడిచేందుకు వినియోగిస్తున్నామని బదులిచ్చారు. ఏదేమైనా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆ షర్ట్‌లు ఉండటం పద్ధతి కాదు.. వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే నసీర్ సూచించారు.



విశాఖ సమాచారమ్

శుక్రవారం 11-4-2025


# పెరిగిపోతున్న 'శంకర్ దాదా'లు

దేశంలో 'శంకర్ దాదా' డాక్టర్లు రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. భారత దేశంలో వైద్య చికిత్సలో సంభవిస్తున్న మరణాల్లో 20% నకిలీ డాక్టర్ల ప్రమేయం వల్లనే అని పపంచ ఆరోగ్య సంస్థ గతంలో వెల్లడిరచింది. రోగులకు ప్రాణ గండంగా తయారైన నకిలీ డాక్టర్ల నిర్వాకానికి తాజా ఉదాహరణ మధ్యప్రదేశ్‌లోని ఒక శంకర్ దాదా వ్యవహారం. మధ్యప్రదేశ్ లోని దమోహ్ పట్టణంలోని క్రిస్టియన్ మిషనరీ ఆస్పత్రిలో నకిలీ వైద్యుడు నిర్వాకంతో నెల రోజుల్లో ఏడుగురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన సంచలనం కలిగించింది. ఎన్. జాన్ కెమ్ పేరుతో దమోహ్‌లోని మిషనరీ ఆస్పత్రిలో ఓ వ్యక్తి గుండె వైద్య నిపుణుడిగా చెలామణి అవుతున్నాడు. ఇతడు ఆపరేషన్ చేసిన ఏడుగురు రోగులు నెల రోజుల వ్యవధిలో మరణించినట్టు ఫిర్యాదులు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దర్యాప్తు చేయగా నిందితుడు అసలు వైద్యుడే కాదని బయటపడిరది. హైదరాబాద్ లోనూ అతడిపై పలు కేసులు నమోద్కెనట్టు గుర్తించామని ఎన్‌హెచ్‌ఆర్‌సి సభ్యుడు ప్రియాంక్ కనూంగో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నకిలీ డాక్టర్లు ఎక్కువగా ఉంటారన్న అనుమానాలు ఉన్నప్పటికీ, హైదరాబాద్ వంటి అర్బన్ సెంటర్లలో కూడా సగం మంది నకిలీ డాక్టర్లు ఉన్నారని ఇటీవల ఒక సదస్సులో బయటపడిరది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) తెలంగాణ 'పబ్లిక్ హెల్త్ ఇమీడియట్ నీడ్ ఫర్ యాక్షన్ ఎగైనెస్ట్ క్వాకెరీ' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఈ విరుద్ధమైన పరిస్థితి బయటపడిరది. రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు (ఆర్‌ఎంపి), ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ల (పిఎంపి) పేరుతో ఇలాంటి మోసం గత కొన్ని దశాబ్దాలుగా సాగుతోందని ఐఎంఎ తెలంగాణ అధ్యక్షుడు ద్వారకానాథ్ రెడ్డి పేర్కొన్నారు. దీనిపై హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు కావడంతో రిజిస్టర్డ్ డాక్టర్లు మాత్రమే మెడిసిన్ ప్రాక్టీస్ చేయాలని, ఆర్‌ఎంపి, పిఎంపిలకు సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ పనికి రాదని ఉత్తర్వులు విడుదలయ్యాయి.

గుజరాత్‌లో ఒక గ్యాంగ్ నుంచి మెడికల్ డిగ్రీలు కొనుక్కున్న14 మంది నకిలీ డాక్టర్లను పోలీసులు 2024 డిసెంబర్‌లో అరెస్టు చేశారు. ఎనిమిది తరగతి చదివిన అభ్యర్థులకు కూడా రూ. 70 వేలు ఇస్తే మెడికల్ డిగ్రీ ఇస్తామని మోసగించే ముఠాకు చెందిన డాక్టర్ రమేష్ గుజరాతీని పోలీసులు అరెస్టు చేశారు. అనేక మంది డాక్టర్లుగా ఇతర రాష్ట్రాల నుంచి ఫోర్జరీ డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు ఉపయోగించి రాజస్థాన్ మెడికల్ కౌన్సిల్ (ఆర్‌ఎంసి) లో రిజిస్టర్ చేయించుకున్న మోసం బయటపడిరది. వీరిలో చాలామంది ప్రాక్టీస్ కూడా ప్రారంభించారు. రాజస్థాన్ మెడికల్ కౌన్సిల్ సరైన తనిఖీ చేయకపోవడంతో ఈ నకిలీ వ్యవహారం చోటు చేసుకుంది. దీంతో ఆర్‌ఎంసి రిజిస్ట్రార్, మరో ఇద్దరు అధికారులు సస్పెండ్ అయ్యారు. దేశంలోని ఇలాంటి నకిలీ డాక్టర్లు అక్రమంగా ఆపరేషన్లు చేస్తుంటారు. కానీ అర్హులైన డాక్టర్ల కొరత ఉండడంతో అధికారులు వీరి గురించి పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ నకిలీ డాక్టర్లు వ్యాధిని గుర్తించడంలో పొరపడుతుంటారు. అలాగే తప్పుడు ఔషధాలను ప్రిస్క్రైబ్ చేస్తుంటారు. కొంతమందికి ఆపరేషన్లు కూడా చేసేస్తుంటారు. పశ్చిమ బెంగాల్‌లో అర్హత కలిగిన ఒక ప్రఖ్యాత డాక్టర్ వివాదాస్పదమైన స్కీమ్ ఒకటి ప్రారంభించారు. అది శిక్షణ లేని వేలాది మంది డాక్టర్లకు తక్కువ వ్యవధిలో త్వరగా మెడిసిన్‌లో శిక్షణ ఇచ్చే కోర్సు . ఈ శిక్షణ పూర్తయిన తరువాత వారు తమకు తాము డాక్టర్లుగా పిలిపించుకోవడం మానేసి హెల్త్ కేర్ వర్కర్లుగా తెరపైకి వచ్చారు. ఈ స్కీమ్‌ను రాష్ట్రమంతా అమలు చేయడానికి పశ్చిమబెంగాల్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఆలోచనకు ఆ రాష్ట్రంలోని చాలా మంది అసల్కెన డాక్టర్లు దిగ్భ్రాంతి చెందారు. ఈ విధంగా తక్కువ వ్యవధిలో త్వరగా శిక్షణ ఇచ్చే ఈ క్రాష్ కోర్సును తప్పు పట్టారు.

ఈ శిక్షణ ఇచ్చినంత మాత్రాన వారిలో వైద్య న్కెపుణ్యం అలవడినట్టు సంతృప్తి పడరాదని, అనేక సంవత్సరాలుగా అక్రమంగా ఆపరేషన్లు చేస్తున్న దోషులను ఈ స్కీమ్ చట్టబద్ధం చేస్తుందన్న తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ స్కీమ్ క్షేత్రస్థాయి లో ఎలాంటి ఫలితాలను అందిస్తుందో వాస్తవాలను తెలుసుకోవడానికి ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటకలో 2007 నుంచి వైద్య ఆరోగ్య విభాగం 1500 నకిలీ డాక్టర్లను పట్టుకోగలిగింది. ఈ పరిస్థితి వైద్యరంగానికే సవాలుగా మారింది.

పంచాంగం

శుక్రవారం 11-4-2025
శ్రీ విశ్వావసు నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, వసంత రుతువు
చైత్ర మాసం

| | |
|---|---|
| తిథి | : శు. చతుర్ధశి రా. 3.22 |
| నక్షత్రం | : ఉత్తర ఫాల్గుణి ప. 3.10 |
| వర్జ్యం | : రా. 12.36 ల 2.24 |

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# ప్రసాదాల దేవుడు.. పూరీ జగన్నాథుడు

జగన్నాథ స్వామి విష్ణువు అవతారంగా భావిస్తారు. ఒరిస్సా రాష్ట్రంలో బంగాళాఖాతం ఒడ్డున పూరీ క్షేత్రంలో జగన్నాథుని ఆలయం ఉంది. ఈ ఆలయంలో వివిధ రకాల ఆహారం, పిండివంటలు ఉదయం నుంచి అనేక సార్లు జగన్నాథునికి నైవేద్యంగా పెడతారు.అందుకే ఆయనను ప్రసాదాల దేవుడు అంటారు. కృష్ణుడు చనిపోయిన తరువాత ఆయన హృదయం జగన్నాథుని దారు విగ్రహంలో ప్రాణప్రతిష్ట చేసారని జగన్నాథ చరితం చెబుతున్నది.ప్రతి 12 సంవత్సరాలకు ఈ దారు విగ్రహాలు(బలభద్రుడు,సుభద్ర,జగన్నాథుడు) కొత్తవి తయారుచేసి వాటిలో ప్రాణప్రతిష్ట చేస్తారు. కలియుగంలో విష్ణువు జగన్నాథుని పేర పూరీ క్షేత్రంలో వెలిసి పూజింపబడుతున్నాడు.దారు(కర్ర)బ్రహ్మ రూపంలో పూజలు అందుకుంటున్నారు.ఆయన ఈ అవతారంలో అన్నం,పిండివంటలు ఆరగిస్తారని ప్రతీతి. అందుకే రోజూ ఆరు సార్లు నైవేద్యం పెడతారు.ఆ తరువాత భక్తులకు ప్రసాదంగా ఆనంద బజారు అన్న చోట వీటిని విక్రయిస్తారు.అన్నదాన్ భోగ్ పేర భక్తులనుంచి విరాళాలు వసూలు చేస్తారు. గుడి ప్రాంగణంలో నాలుగువైపుల ఈ భోగ్ కార్యాలయాలు ఉన్నాయి.పూజారులను పండాలు అంటారు. వారు భక్తులకు ప్రత్యేక దర్శనం చేయించి అన్నదాన్ భోగ్ కార్యాలయంలో విరాళాలు కట్టిస్తారు.జగన్నాథునికి రోజుకు ఆరుసార్లు నైవేద్యం పెడతారు.ఇక్కడ వంటగది ప్రపంచంలోనే అత్యంత పెద్దది అనే నానుడి ఉంది.అలాగే జగన్నాథునికి ఆకలి ఎక్కువ అంటారు. గతంలో తిరుమలలో మిరాసీదారుల రాజ్యం నడిచినట్టు పూరీలో పండాల రాజ్యం నడుస్తున్నది.ఇక్కడ జగన్నాథుని దర్శనం సర్వదర్శనం మినహా ఎలాంటి ప్రత్యేక దర్శనంలేదు.కానీ పండాల సిఫార్సులతో భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.



సామాన్య భక్తుల దర్శనం విషయంలో తోపులాటలు తప్పడంలేదు. కనీసం గుడిలో దర్శనం సమయంలో వాలంటీర్ల సహాయంతో క్యూలను క్రమబద్ధీకరణ చేయాలి.తోపులాటలు లేకుండా దర్శనం ప్రశాంతం గా జరిగేటట్లు చేయాలి. జగన్నాథ దేవాలయంలో బలరాముడు, సుభద్ర, జగన్నాథుడి (కృష్ణుడు) విగ్రహాలు ప్రధానంగా ఉన్నాయి. పూరీ ఊరంతా నమూనాలుగా జగన్నాథుని దేవాలయాలు ఉన్నాయి. గుడి ప్రాంగణం చాలా విశాలంగా చక్కని కట్టడాలతో సుందరంగా తీర్చిదిద్దారు.గుడి ముందు దాదాపు కిలోమీటరు ఎంతో విశాలంగా రహదారులు నిర్మించారు.రథయాత్ర సందర్భంగా ఈ రహదారులు కిక్కిరిసి పోతాయి. ప్రస్తుతం రహదారుల కిరుపక్కలా తాత్కాలిక షాపులు వెలిశాయి.దేవాలయానికి సుమారు కి.మీ దూరంలో పోలీసు సర్కిల్ ఏర్పాటు చేసి అక్కడివరకూ భక్తులు వచ్చే ఆటోలు ఇతర వాహనాలు అనుమతిస్తారు.అక్కడి నుంచి నడవలేని వారిని రిక్షాలలో గుడి ప్రాంగణం వరకూ అనుమతిస్తారు.గుడి ముందు రహదారి, గుడి చాలా సుందరంగా తీర్చిదిద్దారు. స్వామి వారి దేవాలయ గోపుర శిఖరంపై ప్రతిరోజు సాయంత్రం కొత్త జెండా కడతారు.దానిని చూడడానికి భక్తులు వస్తారు.ఉదయం తీసివేస్తారు. శిఖరం పైన సుదర్శన చక్రం ఉంటుంది.ఆ చక్రం స్వయంభూ గా వెలిసిందని అంటారు. అది ఎటు నుంచి చూసినా మనవైపే ఉన్నట్లు ఉంటుంది.

దేవాలయంలో అనేక ఉప ఆలయాలు ఉన్నాయి.వట వృక్షం క్రింద గణేశ్ తదితర ఉపాలయాలు ఉన్నాయి.ప్రాంగణంలో మహాలక్ష్మి, భువనేశ్వరీ, మంగళ గౌరీ సూర్య.నృశుంహుని ఆలయాలు చూడాల్సిన వాటిలో ప్రముఖమైనవి.పూరీలో జగన్నాథుని పుట్టిల్లు, అత్తవారిల్లు బేడీ అంజనేయుని ఆలయం,సముద్రం ఒడ్డున చండితరణి ఆలయం,లోక్నాథ్ గుడి, రామాలయం,శంకరమఠంలోని విమలాంబ ఆలయాలు చూడాల్సినవి. అలాగే దేవాలయానికి దూరంగా స్వామివారి పుష్కరిణి ఉంది.ఆ పుష్కరిణి కి పక్కన జగన్నాథ ఆలయం నమూనా ఆలయం ఉంది.

పూరీజగన్నాథ ఆలయానికి భక్తులు ప్రతిరోజూ విశేషంగా వస్తారు. సర్వదర్శనం సజావుగా జరిగేలా చూడాలి, అలాగే ఆనందబజారులో ప్రసాదాలు భక్తుల ఆకలి తీర్చలేకున్నాయి. వీటితో పాటు నిత్యాన్నదానం కూడా ఏర్పాటు చేస్తే దూరప్రాంతం నుంచి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉంటుంది. ఆహారం విషయంలో ఇక్కడ ఒక నమ్మకం ఉంది. దాన్ని సర్వం జగన్నాథం అంటారు.ఇక్కడి ఆహారం స్వామి ప్రసాదంగా స్వీకరించాలి. ఆకలి విషయంలో అందరూ సమానమే అన్న రీతిలో ఆహారం (ప్రసాదం)విషయంలో ఏలాంటి పట్టింపులు పాటించరాదంటారు. పట్టించుకుంటే స్వామి వారికి ఆగ్రహం వస్తుందని భక్తుల నమ్మకం.

మొదట దీన్ని అవంథీ రాజు నిర్మించాడు.11వ శతాబ్దంలో అనంతవర్ధన్ అనే రాజు పునర్నిర్మించారు. ఈ ఆలయం శిల్పకళ అత్యంత శోభాయమానం.ఇది కళింగ శిల్పకళానైపుణ్యం.

**యం.వి.రామారావు, 8074129668**

# హిజ్రాల నిర్వహణలో హోటళ్ళు!




తమిళనాడులో హిజ్రాల సారథ్యంలో ఫలహారశాలలు నడుస్తున్నాయి.

కోయంబత్తూరు జిల్లా పొల్లాచ్చిలో హిజ్రాలు కలిసి నిర్వహిస్తున్న హెూటల్ విజయవంతంగా నడుస్తున్నాది.

ఈ సమాజంలో హిజ్రాలు కూడా ఒక భాగమే అని చాటి చెప్పే ఉద్దేశంతో ప్రారంభించిన హెూటల్ ఇది అని కోవై జిల్లా హిజ్రాల సంక్షేమ సంఘ కార్యదర్శి తెలిపారు.

పొల్లాచ్చిలో న్యూ బస్టాండ్ వెనకే సల్టానా వీధిలో కోవై హిజ్రాల హెూటలు కోవై జిల్లా సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వాధికారి శ్యామల అధ్యక్షత వహించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మురుగేశన్, అరుళ్మణి, పొల్లాచ్చి లయన్స్ క్లబ్ ప్రతినిధి రాజశేఖర్ తదితరులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కోవై జిల్లా హిజ్రాల సంక్షేమ సంఘం కార్యదర్శి వీణాయాయిని మాట్లాడుతూ కోవై జిల్లా హిజ్రాల సంక్షేమ సంఘం 2012లో నుంచీ హిజ్రాల సంక్షేమం కోసం ఆర్థిక స్థితిగతుల మెరుగుకోసం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సాధించిపెట్టడం, సొంత కాళ్ళపై నిలవడానికి తోడ్పడటం వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పుడు మొదటిసారిగా పొల్లాచ్చిలో హిజ్రాల జీవనాధారం కోసం స్వయం ఉపాధిలో భాగంగా ఈ హెూటలుని ప్రారంభించా మన్నారు. సమాజంలో తాము ఒక భాగమే అని చాటి చెప్పడానికే ఈ హెూటలు మొదలుపెట్టామన్నారు.

వంట కళతోపాటు ఇతర శక్తిసామర్థ్యాలు కలిగిన హిజ్రాలనేకులు కోవై జిల్లాలో ఉన్నారు. వారి ప్రతిభను గుర్తించి వారి జీవనాధారం కోసం ప్రభుత్వం ముందుకురావలసిన అవసరముంది.

హెూటలు ప్రారంభించిన తొలిరోజునే స్థానిక కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఫలహారాలు చేసి వెళ్ళారు. హిజ్రాల కృషిని పలువురు ప్రశంసించారు.

ఇలా ఉండగా మదురైలోనూ హిజ్రాలు కొందరు కలిసి రెండేళ్ళుగా ఓ హెూటల్ నడుపుతున్నారు. హిజ్రా జయచిత్ర ఆధ్వర్యంలో ఇది ప్రారంభమైంది. దీని పేరు ట్రాన్స్ కిచన్! ఇక్కడ పన్నెండుమంది హిజ్రాలు పని చేస్తున్నారు. వండటం, వడ్డించడం అంతా వీరి పనే. ప్రియా బాబు ఆలోచన మేరకు జయచిత్ర దీనికి శ్రీకారం చుట్టారు. రాజాజీ ప్రభుత్వ ఆస్పత్రికి సమీపంలో ఉన్న ఈ హెూటల్లో ధరలు తక్కువే. ఉదయం, రాత్రి ఫలహారాలు, మధ్యాహ్నం పూట లంచ్ ఉంటాయి. హిజ్రాల జీవితంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికే ఇది ప్రారంభించామని జయచిత్ర తెలిపారు.

అదేవిధంగా మరి కొందరు హిజ్రాలు ఓ సంచార వాహన ఫలహార కేంద్రాన్ని నడపటం గమనార్హం.

**- యామిజాల జగదీశ్**



# అమ్మంటే..!

రక్తంతో తడిసి..
ఉమ్మనీరులో నానిన నిన్ను
కన్నీటితో కడిగి
స్వచ్ఛంగా భూమ్మీదకు తెచ్చే
దేవత అమ్మ..!

గుండెలో పుట్టి..
గొంతు ద్వారా
వెలువడే ప్రణవనాదం అమ్మ..!

పిలుపు కాదది మైమరపు..
నీ జ్ఞానం సాధించిన తొలిగెలుపు...
దారితప్పి నడిచే వేళ జబ్బచరుపు..
నీ నిరంతర తలపు..
నిన్ను భూమ్మీదకు
తెచ్చిన తలుపు..
నీ మేలుకొలుపు అమ్మ..!

అమ్మ..కడుపులో ఉన్నప్పుడు
బయటికి రావడం
ఎలాగో నేర్పిస్తుంది..
బయటకి వచ్చాక బతకడం
ఎలాగో చూపిస్తుంది..!

**- సురేష్, 9948546286**

# పత్రశాయి..!

## నాటి జ్ఞాపకాలు







దేశవ్యాప్త ప్రసిద్ధి చెందిన తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీల గురించి అందరికీ తెలిసిందే. ఇక్కడ నర్సరీ రైతులు దేశ విదేశాలలోని ప్రత్యేకమైన మొక్కలను ఇక్కడకు తీసుకొస్తూ ఉంటారు. ఇక్కడినుంచి అనేక ప్రత్యేక మొక్కలు విదేశాలకు ఎగుమతి చేస్తుంటారు. అయితే సుమారు ఇరవై ఏళ్ల క్రితం అంటే 2005లో ఒక ప్రముఖ తెలుగు దినపత్రిక మెయిన్ ఎడిషన్ మొదట పేజీలో ఒక వార్త ప్రచురించారు. దేశంలోని అన్ని ఎడిషన్ లోనూ ఆ వార్త వచ్చింది. ఆ వార్త ఏంటంటే నీటిలో తేలియాడే ఆకుపై పసిపాప పాలు తాగుతూ పడుకుంది.అదీ ఆ మొక్క ప్రత్యేకత. మన దేశానికి ఈ మొక్క అప్పుడే పరిచయమైంది. దేశవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశమైంది.

రాజమహేంద్రవరం కేంద్రంగా సుదీర్ఘ కాలం పాటు ఫోటో జర్నలిస్టుగా పనిచేసిన మిత్రులు శ్రీనివాస్ పట్నాయక్ ఈ నర్సరీలలో ఎన్నో ప్రత్యేకమైన ఫోటో వార్తలు ఇచ్చారు. నిత్యం ఇక్కడ మొక్కల్లోని ప్రత్యేకతను గుర్తించడానికి కళ్లల్లో లెన్స్ లు వేసుకుని తిరిగేవారు. ఒకరోజు ఆయనకు వేమగిరి జాతీయ రహదారి పక్కన ఉన్న సుందరరామ రాజు గారి నర్సరీలో పెద్దపెద్ద ఆకులతో ఉన్న విక్టోరియా అమెజోనికా(ప్రపంచంలోనే పెద్ద ఆకులు కలిగిన నీటి మొక్క) మొక్క కనిపించింది. మనం నీటిలో తేలియాడే తామరాకులను చూస్తుంటాము కదా అదే లక్షణాలతో ఈ పెద్ద పెద్ద ఆకులున్న మొక్క ఆయన్ని విశేషంగా ఆకట్టుకుంది. దీని ప్రత్యేకత ఏంటని రైతు ను అడగగా ఈ ఆకు మీద నాగుగైదు నెలలు పైబడిన పిల్లలు పడుకున్నా నీటిలో మునగరని, అంత బలమైన ఆకులని వివరించారు.దక్షిణ అమెరికా నుంచి రైతు సుందర రామరాజు రెండు సార్లు తీసుకొచ్చినా ఇక్కడ అవి జీవించలేదు.మూడవసారి తెప్పించి చాలా జాగ్రత్తలతో పోషించగా ఆ మొక్క ఇటువంటి ఆకులను ఇచ్చింది.

అంతే ఎలాగైనా ఆకుపై పాప లేదా బాబును పడుకోబెట్టి ఫోటో తీయాలి అనుకున్నారు పట్నాయక్. కానీ అలా పిల్లలను పడుకోబెట్టడానికి ఏ తల్లిదండ్రులు ఇష్టపడలేదు. చివరకు ఆ నర్సరీలో పనిచేసే కూలీలు కూడా ధైర్యం చేయలేదు. కామిరెడ్డి సూర్య ప్రకాష్ అనే వ్యక్తి తన ఆరునెలల పాపను తీసుకొచ్చి ఈ ఆకుపై పడుకోపెట్టారు.అంతే పట్నాయక్ కెమెరా క్లిక్ మంది.అద్భుతమైన ఫోటో ఆవిష్కరించింది.వారు పడ్డ కష్టం ఫలించింది.

పెద్ద ఫోటో తో "పత్రసాయి"(ఆకుపై పడుకున్న శ్రీమహావిష్ణువు) హెడ్డింగ్‌తో ప్రముఖంగా ప్రచురించడంతో నాటి పాఠకులను విశేషంగా ఆకట్టుకుంటుంది.జర్నలిస్టు, ఫోటో జర్నలిస్టు ఇద్దరు శ్రీనివాసరావు లకు పత్రిక యాజమాన్యం అభినందిస్తూ బహుమతులు అందించారు.

మరి ఈ ఫోటో పక్కన ఉన్న ఆ డాక్టరమ్మ ఎవరు అనేకదా మీ అనుమానం. పాల డబ్బాతో ఆకుపై పడుకున్నా ఆ పసిపాపే ఈ డాక్టరమ్మ. పసి ప్రాయంలోనే ఎందరో దీవెనలు అందుకున్న ఈ అమ్మాయి జనరల్ కేటగిరిలో కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ఎంబిబిఎస్ సీటు సంపాదించింది. ప్రస్తుతం ఆ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతుంది. పేరు కామిరెడ్డి సాయి సత్య రత్న శ్వేత. సెలబ్రిటీల పిల్లల కంటే ఎక్కువగా ఆరు నెలల వయసులోనే ఈ అమ్మాయి అందర్నీ ఆకట్టుకుంది ప్రస్తుతం చదువుల తల్లిగా పేరు తెచ్చుకుంది.ఆనాడు ఇష్టం లేకపోయినా ఈ ఫోటోకు ఒప్పుకున్నా ఇప్పుడు ఆ అమ్మాయితో పాటు కుటుంబ సభ్యులు అదృష్టంగా భావిస్తున్నారు.

మరి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారి పక్కన బక్కబలసగా ఉన్న ఆ వ్యక్తి ఎవరనేది తెలుసుకోవాలి కదా... ఆయనే ఫోటో జర్నలిస్టు శ్రీనివాస్ పట్నాయక్. మరి ముఖ్యమంత్రితో కలిసి ఉన్నది ఎందుకు పెట్టారు అనుకుంటున్నారా..? ఆ ఫోటోకు ప్రతిఫలమే ఈ ఫోటో. పట్నాయక్ తీసిన ఈ అమ్మాయి ఫోటోకు మెచ్చి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2005 సంవత్సరానికి ఉత్తమ ఫొటోగ్రఫీ అవార్డును ఇచ్చింది. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందంటారు పట్నాయక్ .

-కొండ్రెడ్డి లక్ష్మి శ్రీనివాస్
, సీనియర్ జర్నలిస్టు

## ఇచ్చిపుచ్చుకోవడం!



అది ఒక బౌద్ధ మఠం. అక్కడి గురువు ఆందోళనలో ఉన్నాడు.

ఒకానొకప్పుడు ఆ మఠం ఎంతో గొప్పగా విలసిల్లుతుండేది.

ప్రస్తుతం ఆ మఠం గురించి చెప్పుకోవడమే లేదు. దాని స్థాయి తగ్గి అట్టడుగుకి పడిపోయింది.

ఈ వాస్తవ స్థితి ఆయన ఆందోళనకు ప్రధాన కారణం.

మఠంలోనే భిక్షువులు ఒకర్నొకరు గౌరవించుకోవడం లేదు. ఎవరిష్టమొచ్చినట్టు వాళ్ళు ప్రవర్తిస్తున్నారు.

మఠంలోని స్థితిగతులు ఆయన మనసుని నొప్పిస్తున్నాయి.

ఒకరోజు ఆయన తనకన్నా సమర్థుడైన గురువు కోసం వెతుక్కుంటూ బయలుదేరారు. ఆయనను కలిసి తన సమస్యను చెప్పుకున్నారు.

ఆ గురువు కాస్సేపు ఆలోచించి "మీ మఠంలో బుద్ధుడే వచ్చి ఉంటున్నారు. మీరెవరూ ఆయనను పట్టించుకోలేదు. ఆయనను విర్లక్ష్యం చేసారు. ఇవ్వవలసిన గౌరవాన్ని ఇవ్వలేదు. మరి అటువంటప్పుడు మఠం స్థాయి దిగజారదా?" అని ప్రశ్నించారు.

ఆయన మాటలు విన్న మఠం గురువు కిమ్మనక మఠం చేరుకున్నారు. అక్కడున్న భిక్షువులకు విషయమంతా చెప్పారు. అందరికీ ఆశ్చర్యమేసింది.

ఆ క్షణం నుంచి తన పక్కవారే బుద్ధుడేమో అనుకుని పరస్పరం వినయవిధేయతలతో మెలిగారు. వారి ప్రవర్తనలో పెనుమార్పు. ఐకమత్యం పెరిగింది. నిర్లక్ష్య ధోరణి కించిత్ కూడా లేదు.

ఈ ఊహాతీత మార్పుతో కాలక్రమంలో ఆ మఠానికి పూర్వపు వైభవం వచ్చేసింది.

ఇచ్చి పుచ్చుకోవడమన్నది అతి ముఖ్యమైన కిటుకంటే ఇదేనని ఈ చిన్నికథ ద్వారా తెలుసుకోవాలి.

**- జగదీశ్**

## చరిత్రలో ఈ రోజు (ఏప్రిల్ 11)

**సంఘటనలు:**

2016 : ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంకు భారతదేశంలో ప్రారంభం

1919: అంతర్జాతీయ కార్మిక సంస్థ ఏర్పాటు

**జననాలు:**

1827: జ్యోతీరావు పూలే, సంఘ సంస్కర్త

1869: కస్తూరిబాయి గాంధీ, భారత స్వాతంత్ర్యోద్యమ కర్త, మహాత్మా గాంధీ సతీమణి

1904: కుందన్ లాల్ సైగల్, భారత గాయకుడు,, నటుడు

1951: రోహిణి హట్టంగడి, భారతీయ చలనచిత్ర నటి.

1964: అఫ్సర్, కవి, విమర్శకుడు, రచయిత.

1991: పూనం పాండే, భారతీయ మోడల్, సినిమా నటి

## నూకాంబిక సన్నిధిలో సీఎంఆర్ అధినేత దంపతులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన నూకాంబిక అమ్మవారిని బుధవారం సీఎంఆర్ అధినేత మావూరివెంకటరమణ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదం అందజేశారు. అమ్మవారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఆలయ ఈవో వెంపల్లి రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిశెట్టిశంకర్రావు, కాండ్రేగులరాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పెన్షనర్ల సర్వజన సభ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ విజయవాడ డివిజన్ అనకాపల్లి బ్రాంచి మొదటి సర్వజన సభ బుధవారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఆర్ఇ డబ్ల్యూ ఎఫ్ జోనల్ సెక్రెటరీ జీవీఎం శ్రీనివాసరావు, బీజెడ్ఏ డివిజన్ సెక్రెటరీ రాంగోపాల్, కామేశ్వరరావు జి రమేష్ బాబు తుని, కాకినాడ, సామర్లకోట, ఎలమంచిలి బ్రాంచ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. దువ్వాడ నుండి ఎలమంచిలి వరకు సౌత్ సెంట్రల్ రైల్వే, ఈస్ట్‌కోస్ట్ రైల్వే, ఖడ్గపూర్ రైల్వే వర్క్ షాప్ నుండి పనిచేసి రిటైర్ అయిన రైల్వే పెన్షనర్స్ సుమారు వందమందికి పైగా హాజరయ్యారు. సమావేశంలో వారు. అనకాపల్లి రైల్వే స్టేషన్ ఏరియాలో రైల్వే ఆసుపత్రి ప్రారంభించాలని, అనకాపల్లి కార్పొరేట్ ఆస్పత్రికి అనుమతించాలని, దువ్వాడ నుండి సామర్లకోట వరకు, సౌత్ కోస్ట్ రైల్వే, విశాఖపట్నం డివిజన్లో విలీనం చేయాలని ప్రతిపాదించారు. కార్యక్రమంలో జీవీ ఎన్ సాగర్,ప్రెసిడెంట్, ఎస్వీ రమణ, జోగి నాయుడు, రామకృష్ణ, జానేష్, సూరి అప్పారావు, వి.శ్రీనివాసరావు, కోశాధికారి పాల్గొన్నారు.

## Spoken English -23

@- Lesson 5: I'M HUNGRY (నాకు ఆకలిగా వుంది)

- Hi Sarah, how are you? - హాయ్ శారా ఎలా వున్నావు?

-Fine, how are you doing?- బాగున్నాను. నీవు ఏమి చేస్తున్నావు?

-What do you want to do?- నీవు ఏమి చేయాలనుకుంటున్నావు?

-I'm hungry. I'd like to eat something. - నాకు ఆకలిగా వుంది. ఏదైనా తినాలనుకుంటున్నాను

- Where do you want to go?- ఎక్కడకు వెళ్దామనుకుంటున్నావు?

- I'd like to go to an Italian restaurant. - ఇటాలియన్ రెస్టారెంట్ కు వెళ్దామనుకుంటున్నాను.

- What kind of Italian food do you like?- ఏ విధమైన ఇటాలియన్ ఫుడ్ నీకు ఇష్టం?

- I like spaghetti. Do you like spaghetti? - నాకు స్పాగెట్టీ ఇష్టం. నీకు అది ఇష్టమేనా?

- No, I don't, but I like pizza.- లేదు, నాకు ఇష్టం వుండదు. నాకు పిజ్జా అంటే ఇష్టం.

@-:Lesson 6: DO YOU WANT SOMETHING TO DRINK? (త్రాగడానికి నీకు ఏమైనా కావాలా?)

= David, would you like something to eat? - డేవిడ్ త్రాగడానికి నీకు ఏమైనా కావాలా?

-No, I'm full.- వద్దు. కడుపు నిండుగా వుంది.

-Do you want something to drink? - త్రాగడానికి ఏమైనా కావాలా?

- Yes, I'd like some coffee.- అవును. కొంచెం కాఫీ కావాలి

- Sorry, I don't have any coffee. - సారీ, నా దగ్గర ఏ విధమైన కాఫీ లేదు.

--That's OK. I'll have a glass of water.- ఓకే, నాకు గ్లాసు వాటర్ కావాలి?

-A small glass, or a big one? - చిన్న గ్లాసైనా లేదా పెద్ద గ్లాసైనా

@-Lesson 7: THAT'S TOO LATE! (చాలా ఆలస్యమైంది)

-Mary, would you like to get something to eat with me? - మేరీ, తినడానికి ఏమైనా తీసుకు రాగలవా?

- When?- ఎప్పుడు?

-At 10 O'clock. - 10 గంటలకు

-10 in the morning?- ఉదయం పోలికా?

-No, at night. - లేదు. రాత్రికి.

- Sorry, that's too late. I usually go to bed around 10:00 PM.- సారీ, బాగా ఆలస్యమవుతుంది.సాధారణంగా నేను రాత్రి 10 గంటలకే పడుకుంటాను.

How about 5:00 PM? - 5:00 గంటలకు పర్వాలేదా?

-That's fine.- అది మంచిది

- OK, see you then. - ఓకే, అప్పుడు కలుద్దాం.

- Alright. Bye.- అంతా మంచిది. బై!

**By Dr.P.V.Ram, Visakhapatnam. 9553574250**
**(Visakha Samacharam)**

# ఫిష్ కాన్ క్రియాశీలక సభ్యుల సమావేశం





**నెల్లూరు, (విశాఖ సమాచారమ్):-** ఫిష్ కాన్ నెల్లూరు జిల్లా క్రియాశీలక సభ్యుల సమావేశం నెల్లూరు మినర్వా హెూటల్ లో జరిగింది. ఈ సమావేశంలో ఫిష్ కాన్ రాష్ట్ర డైరెక్టర్ మరియు జాతీయ మత్స్యకారుల సంఘం సమాఖ్య ప్రధాన కార్యదర్శి అర్జిల్లి దాసు మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారులు పథకాలు పొందడంలో బాగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నేటి వరకు మత్స్యకార భరోసా రాలేదని, గత సంవత్సరం, ఈ సంవత్సరం కలిపి 40 వేల రూపాయలు ఒకలక్ష 35 వేల మంది మత్స్యకారులకు జమ చెయ్యాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య మాజీ చైర్మన్ కొండూరు పాలిశెట్టి మాట్లాడుతూ ఈ నెలలో మత్స్యకారులకు మత్స్యకార భరోసా వస్తుందని చెప్పారు.

ఈ సమావేశానికి రాష్ట్ర ఫిష్ కాన్ డైరెక్టర్ భక్తాని శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో ఫిష్ కాన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. శివాజీ, రాష్ట్ర ఫిష్ కాన్ డైరెక్టర్ వేణుగోపాల్, మత్స్యకార నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## అనిల్ రావిపూడి, రోజా న్యాయనిర్ణేతలుగా డ్రామా జూనియర్స్ సీజన్ 8

### ఈ శనివారం రాత్రి 9 గంటలకు.. మీ జీ తెలుగులో!

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** తెలుగు ప్రేక్షకులకు ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలని అందిస్తూ వినోదం పంచుతున్న ఛానల్ జీ తెలుగు. చిన్నారుల్లోని ప్రతిభను వెలికితీస్తూ ప్రేక్షకాదరణతో విజయవంతంగా 7 సీజన్లు పూర్తి చేసుకున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ 8 ఏప్రిల్ 12న, ప్రారంభం కానుంది, ప్రతి శనివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో!




సంవత్సరాల నుంచి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న డ్రామా జూనియర్స్ 8వ సీజన్‌తో మరోసారి ప్రేక్షకులకు వినోదం పంచేందుకు సిద్ధమైంది. తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్‌లోని పిల్లల్లో దాగున్న నటనా ప్రతిభను వెలికి తీసే ఉద్దేశ్యంతో కొత్త సీజన్ని ప్రారంభిస్తోంది. ఈ షో ను ఎవర్గ్రీన్ ఎనర్జిటిక్ యాంకర్ సుధీర్ హెూస్ట్ చేయనున్నారు. పిల్లల స్కిట్లకి, సుధీర్ కామెడీ పంచులు, టైమింగ్ తోడైతే ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వడం ఖాయం.

ప్రతిభ గల చిన్నారులను మరింత ప్రోత్సహించి వారిని ఆశీర్వదించేందుకు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి, నటి రోజా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. వరుస హిట్ సినిమాలతో సక్సెస్ఫుల్ డైరెక్టర్ గా రాణిస్తున్న అనిల్ రావిపుడి జీ తెలుగు డ్రామా జూనియర్స్ 8 షో ద్వారా బుల్లితెరపై మొదటిసారిగా న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తూ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. ఇక, డ్రామా జూనియర్స్ సీజన్ 8 గ్రాండ్ లాంచ్ ఎపిసోడ్ ముఖ్య అతిథులుగా ప్రముఖ నటులు జగపతి బాబు, ఆమని హాజరై చిన్నారుల్లో మరింత ఉత్సాహం నింపనున్నారు. వీళ్ళ నటనా ప్రతిభ కనబరిచే అద్భుతమైన ప్రదర్శనలు, సరదా సంభాషణలతో డ్రామా జూనియర్స్ సీజన్ 8 ఘనంగా ప్రారంభం కానుంది.

ఇక, ఈ సీజన్లో పాల్గొనే చిన్నారులు రెండు జట్లు బాయ్స్ టీమ్, గర్ల్స్ టీమ్ గా తలపడనున్నారు. గర్ల్స్ టీమ్ కి యాంకర్ లాస్య, బాయ్స్ టీమ్ కి త్రినయని సీరియల్ తో జీ తెలుగు ప్రేక్షకులను అలరించిన నయని మెంటర్లుగా వ్యవహరిస్తున్నారు. మెంటర్ల సారథ్యంలో అలరించే స్కిట్స్ తో అంతులేని వినోదం పంచే ఈ కార్యక్రమాన్ని జీ తెలుగు వేదికగా ప్రతి శనివారం మీరూ తప్పకుండా చూడండి!

## పోలీసులు ఆత్మస్థైర్యాన్ని దెబ్బ కొడుతున్న జగన్ రెడ్డి

### బుద్దనాగ జగదీష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రప్రదేశ్ లో సహజ మరణం జరిగిన, కుటుంబ కలహాల వల్ల చనిపోయిన ఫ్యాక్షనిస్టు రాజకీయాల వల్ల చనిపోయిన శవాలను వెతుక్కుంటూ జగన్ ప్రత్యక్షమైపోతారని, వారు మా వైసీపీ కార్యకర్తని చంపారని వారి కుటుంబాల్ని ఒక్క రూపాయి ఇచ్చే ఆదుకున్న దాఖలలు నేటికీ లేదని, పేరుకు ఓదార్పు, చేసేది రాజకీయ ప్రయోజనాల కోసం అని తెలుగుదేశం పార్టీ మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సంఘటనపై జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఏ సంఘటన జరిగినా పోలీసులను బట్టలు ఊడదీస్తాం ఎక్కడున్నా సప్త సముద్రాల ఆవల ఉన్న తీసుకువస్తాం, బ్లాక్మెయిల్ రాజకీయాలు చేసి పబ్బం గడుపుకుంటూ అతను నీచ రాజకీయాలకు పరాకాష్ట అని నాగ జగదీష్ అన్నారు. గత ఐదు సంవత్సరాలలో తాను చేసిన అరాచక పాలన మరిచిపోయి నీతివాక్యాలు వల్లిస్తూ, డబ్బులు ఇచ్చి కార్యకర్తలను ఉసుగొల్పి, పోలీసులపై మతిస్థిమితం లేని ప్రకటనలు చేయడం, ప్రశాంతమైన వాతావరణ పరిస్థితిని కలుషితం చేసి రాష్ట్రంలో శాంతిభద్రతలు లేదని నమ్మించే ప్రయత్నాలు చేయడం, అతనికి అతనే సాటి అని నాగ జగదీష్ జగన్ పై మండిపడ్డారు. గత పది నెలల్లో జగన్ రెడ్డి శవ యాత్రలు చేయడం రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని ప్రజలకు రక్షణ లేదని సంగనాచి మాటలు చెప్పి కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, ఈ లెవెన్ రెడ్డి కి ప్రజా సమస్యల పరిష్కారానికి శాసనసభకు వెళ్లకుండా ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేయకుండా, తన క్రిమినల్ కార్యకర్తలకు మనం రెండు సంవత్సరాల్లో అధికారంలోకి వస్తాం అందరి సంగతి చూస్తాం విడుదల రజిని, కారుమూరు నాగేశ్వరరావు మాజీ మంత్రులు తమ కార్యకర్తలను కాపాడుకోవడానికి రెచ్చగొట్టే మాటలు ఆడుతున్నారని ఇటువంటి సంఘవిద్రోహుల పట్ల పోలీస్ కేసులు నమోద చేయాలని నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు. తాడేపల్లి టు యలహంక ఉండటం వల్ల ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని, కార్యకర్తలకు డబ్బులు ఇచ్చి బయటకు వస్తేనే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని, కనుక యలహంక కు పరిమితం అవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారని నాగ జగదీష్ అన్నారు.

## ముగిసిన పదవ తరగతి మూల్యాంకనం

### డీఈవో గిడ్డి అప్పారావు నాయుడు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** జిల్లా కేంద్రం అనకాపల్లి లో ని మూడు కేంద్రాల్లో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకనం (వాల్యూషన్) ప్రక్రియ పూర్తయిందని అనకాపల్లి జిల్లా విద్యా శాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా కేంద్ర అనకాపల్లిలో పక్కాగా, పకడ్బందీగా మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందుకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ వారి సంపూర్ణ సహాయ, సహకారములతో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్, జిల్లా ఉప విద్యా శాఖాధికారి, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్, ప్రభుత్వ పరీక్షలు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది, ప్రణాళిక మరియు సహకారములతో, అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లు, చీఫ్ ఎగ్జామినర్లు, అసిస్టెంట్ ఎగ్జామినర్లు నిరంతర, నిర్విరామ మూల్యాంకన నిర్వహణ, మూడు మూల్యాంకన కేంద్రాలలో చిత్తశుద్ధితో పనిచేసిన క్షేత్రస్థాయి సిబ్బంది, కృషి, సహకారములతో మరియు స్ట్రాంగ్ రూమ్ సిబ్బంది అవిరామ శ్రమల ఫలితం, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, జీవీఎంసీ సిబ్బంది, విద్యుత్, తపాలా శాఖ సిబ్బంది అందించిన సేవల సహకారంతో అనకాపల్లి జిల్లా లో ఈ నెల 3 వ తేది నుంచి నేటి వరకూ జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ దిగ్విజయంగా సకాలంలో పూర్తి అయిన సందర్భంలో అందరికీ పేరుపేరున కృతజ్ఞతా పూర్వక ధన్యవాదములుమరియు అభినందనలు తెలిపారు.

## రేపు తిరుపతిలో వెంకయ్య నాయుడు పర్యటన



**తిరుపతి:** భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తిరుపతి పర్యటన ఖరారైనట్లు పూర్వ ఉపరాష్ట్రపతి కార్యాలయం ఓ ప్రకటనలో తెలియజేసింది. ఏప్రిల్ 12, 13 తేదీల్లో ఆయన తిరుపతిలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

ఏప్రిల్ 12 ఉదయం హైదరాబాద్ నుంచి బయలు దేరి ఉదయం గం. 7.45 ని.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకోనున్నారు.

ఉదయం గం. 10-00 ని.లకు రేణిగుంట రోడ్ లోని కచ్ఛపి ఆడిటోరియంలో "ఒకే దేశం - ఒకే ఎన్నిక" సెమినార్ లో ప్రసంగిస్తారు.

సాయంత్రం గం. 5-00 ని.లకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో హాస్టల్ బిల్డింగ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తారు.

సాయంత్రం గం. 6-00 ని.లకు జాతీయ సంస్కృత విద్యాలయంలోని ఇండోర్ ఆడిటోరియంలో శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ సంస్మరణ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

ఏప్రిల్ 13వ తేదీ ఉదయం గం. 8-20 ని.లకు రేణిగుంట విమానాశ్రయం నుంచి హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

# విద్య, ఉద్యోగ సమాచారం

## ఎన్టీపీసీలో ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు




దేశంలోని అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థ నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ), న్యూ దిల్లీ.. ఫిక్స్‌డ్‌టర్మ్ ప్రాతిపదికన కింది ఎగ్జిక్యూటివ్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. అర్హత గల అభ్యర్థులు ఏప్రిల్ 25వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవచ్చు.

**పోస్టు వివరాలు:**

ఎగ్జిక్యూటివ్ (హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్)- 15 ఖాళీలు

(యూఆర్-08, ఈడబ్ల్యూఎస్-01, ఓబీసీ- 03, ఎస్సీ-02, ఎస్టీ-01)

**అర్హత:** డిగ్రీ (హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్/ హాస్పిటల్ మేనేజ్‌మెంట్) లేదా డిగ్రీతో పాటు డిప్లొమా/ పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ ఉత్తీర్ణత, ఉద్యోగానుభవం ఉండాలి.

**జీతం:** నెలకు రూ.71,000.

ఎన్‌సీఈఎస్ఎస్-కేరళలో 16 ఖాళీలు

**గరిష్ఠ వయోపరిమితి:** 45 ఏళ్లు మించకూడదు.

**ఎంపిక విధానం:** స్క్రీనింగ్/ షార్ట్‌లిస్ట్/ సెలక్షన్ టెస్ట్/ ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా.

**దరఖాస్తు ఫీజు:** రూ.300బీ ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ మహిళా అభ్యర్థులకు ఫీజు లేదు.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.

**దరఖాస్తు చివరి తేదీ:** 25-04-2025.

## నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సిల్చార్‌లో 21 ఖాళీలు



అస్సాంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సిల్చార్ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మే 8వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు.

**విభాగాలు:** సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, ఇనుస్ట్రుమెంటేషన్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్

పోస్టు పేరు-ఖాళీలు

1. అసిస్టెంట్ రిజిస్ట్రార్: 01
2. హిందీ ఆఫీసర్: 01
3. సూపరింటెండెంట్: 01
4. జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్: 01
5. సీనియర్ టెక్నీషియన్: 03
6. టెక్నీషియన్: 04
7. జూనియర్ టెక్నీషియన్: 07
8. సీనియర్ అసిస్టెంట్: 03

మొత్తం ఖాళీల సంఖ్య: 21

**జీఆర్ఎస్ఈలో మేనేజీరియల్ ఉద్యోగాలు**

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో మాస్టర్ డిగ్రీ, డిగ్రీ, ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

**వయోపరిమితి:** అసిస్టెంట్ రిజిస్ట్రార్, హిందీ ఆఫీసర్‌కు 35 ఏళ్ళు, సూపరింటెండెంట్, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్‌కు 30 ఏళ్లు, సీనియర్ టెక్నీషియన్, సీనియర్ అసిస్టెంట్‌కు 33 ఏళ్లు, టెక్నీషియన్, జూనియర్ అసిస్టెంట్‌కు 27 ఏళ్లు మించకూడదు.

**దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1500, ఎస్సీ/ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు రూ.750.

**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ ద్వారా.

**దరఖాస్తు చివరి తేదీ:** 2025 మే 08.

**ఎంపిక ప్రక్రియ:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

## డీహెచ్ఎస్ కడప జిల్లాలో 9 ఖాళీలు

కడప జిల్లాలోని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఒప్పంద ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకీ దరఖాస్తులు కోరుతోంది. అర్హత గల అభ్యర్థులు ఏప్రిల్ 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోస్టు పేరు-ఖాళీలు**

1. బయో స్టాటిస్టీసియన్: 01
2. రేడియోగ్రాఫర్: 01
3. ల్యాబ్ టెక్నీషియన్: 02
4. ల్యాబ్ అటెండెంట్: 02
5. జీడీఏ/ఎన్‌వో/ఎఫ్ఎన్‌వో: 03

**మొత్తం ఖాళీల సంఖ్య:** 09

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీఏ, బీఎస్సీ, పదోతరగతి, డీఎంఎల్‌టీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

**వయోపరిమితి:** 42 ఏళ్లు నిండి ఉండాలి. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు ఉంటుంది.

**జీతం:** నెలకు బయో స్టాటిస్టిషీయన్ పోస్టుకు రూ.18,500, రేడియోగ్రాఫర్ పోస్టుకు రూ.35,570, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుకు రూ.32,670, మిగతా పోస్టులకు రూ.15,000.

**దరఖాస్తు ప్రక్రియ:** ఆఫ్‌లైన్ ద్వారా.

**దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.500, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.300.

**దరఖాస్తు ప్రారంభ తేదీ:** 2025 ఏప్రిల్ 8.

**దరఖాస్తు చివరి తేదీ:** 2025 ఏప్రిల్ 16.

**చిరునామా:** ఆఫీస్ ఆఫ్ ది డిస్ట్రిక్ కో-ఆర్డీనేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీస్, డీఎస్‌హెచ్, కడప, ఓ బ్లాక్, న్యూ కలెక్టరేట్, కడప, వైఎస్ఆర్ జిల్లా.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



పరవాడ, (విశాఖ సమాచారమ్):- మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్ శ్రీ పైడిమాంబ వెల్డింగ్ షాప్ వద్ద మజ్జిగ చలివేంద్రం గురువారం ప్రారంభించారు. గత కొన్ని సంవత్స రాల నుండి మజ్జిగ చలివేంద్రాన్ని వెల్డింగ్ షాప్ నాయుడు ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా గణేష్ వెల్డర్ వారి కుమార్తె పూర్ణిమ శ్రీ పుట్టినరోజు సందర్భంగా వేసవికాలంలో ప్రజలకు దాహం తీర్చాలని దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మోటూరు హరి, అయ్యబాబు, జానీ బాబు, కనకం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ డి డి నాయుడు ను సత్కరించిన వాకర్స్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్ ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ వాకర్స్ క్లబ్ అనకాపల్లి వాకర్స్ క్లబ్ సభ్యులు సంయుక్తంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి.డి నాయుడును వాకర్స్ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, పెతకంశెట్టి శ్రీనివాసరావు బొడ్డేడ శ్రీనివాసరావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి డి నాయుడు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ధర్మ రక్షణకు, ఆలయ పరిరక్షణకు, హిందూ సమాజాన్ని శక్తివంతమైన సమాజముగా తీర్చిదిద్దుట, విలువలతో కూడిన కుటుంబ వ్యవస్థ అందరూ ప్రోత్సహించాలని డిడి నాయుడు అన్నారు. అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ సనాతన ధర్మం కాపాడుతూ పెద్దలను గౌరవించే విధంగా, చిన్నపిల్లలకు హిందూ సంప్రదాయాలను తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి లోవరాజు కాండ్రేగుల జగ్గారావు కాండ్రేగుల వెంకట సూరి కొణతాల మురళి కొణతాల నాగేశ్వరరావు శిలపరశెట్టి భాస్కరరావు బొడ్డేడ భాస్కరరావు ఆర్టీవో శ్రీను దాడి రాము కైచెర్ల చిన్న బొడ్డేడు మోహన్ కాండ్రేగుల ఆదిబాబు కాండ్రేగుల వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాబ్జి జన్మదిన వేడుకలు



తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):- గజ్జరం గ్రామంలో దళిత యువ నాయకులు, అరుంధతి పోరాట నేత , గజ్జరం గ్రామ యూత్ ప్రెసిడెంట్ మల్లిపూడి బాపూజీరావు (బాబ్జి) జన్మదిన వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో యువకులు లక్ష్మణరావు, వెంకటేష్, రాము, సుదర్శన్, దుర్గారావు, ఏడుకొండలు, కిషోర్, బన్నీ, రాజేష్, కొల్లి చిన్నబాబు, కృష్ణ బాబు మరియు బిజె.ఆర్ యూత్ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## శ్రీ పైళమ్మ తల్లికి వెండి కిరీటం బహూకరణ





తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):- పైడిమెట్ట గ్రామ దేవత శ్రీ పైళమ్మ తల్లి అమ్మవారికి గ్రామస్తులంతా కలిసి వెండి కిరీటం బహుకరించారు.

మరో ప్రక్క పాత రామాలయం వద్ద మొన్న జరిగిన శ్రీరామనవమి సందర్భంగా అన్న సమారాధన మరియు నూతనంగా నిర్మించిన గుడి మొదటి సంవత్సర వార్షికోత్సవంగా ప్రతి ఏడాది భోజనాలు ఏర్పాటు చేస్తామని ఆలయ కమిటీ నిర్వాహకులు, విత్తం నాని, విత్తం కృష్ణ, పెద్దలు యువకులు అంజి, సురేష్, సతీష్, కృష్ణ, దుర్గా ప్రసాద్ తెలియజేశారు.

## మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- మండలంలోని దిబ్బపాలెం జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు మహిళా చట్టాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఏఎస్ఐ మణికుమారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలకు బాల్యవివాహాలు గురించి ఫోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. విద్యార్థులు చక్కటి డ్రెస్ కోడ్ తో స్కూలుకు రావాలని అలాగే వ్యక్తిగత శుభ్రం పోషకాహారం గురించి శ్రద్ధ తీసుకోవాలన్నారు. చిన్నతనంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని లేకుంటే భవిష్యత్తులో అవమానాలు శిక్షలు ఎదుర్కొనవలసిన పరిస్థితి ఉంటుందన్నారు. చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని క్రమశిక్షణతో మెలగాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ పుష్పలత శిరీష పాఠశాల హెడ్మాస్టర్ జి ఉమామహేశ్వరరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 15 ఏళ్ల కాలం.. 57 దొంగతనాలు



రాజమహేంద్రవరం: 15 ఏళ్ల కాలంలో 57 దొంగతనాలకు పాల్పడిన నేరస్థుడిని తూర్పు గోదావరి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఎస్పీ డి.నరసింహకిషోర్ బుధవారం విలేకరులకు వెల్లడించిన వివరాల ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం గునుపూడి బ్రాహ్మణ వీధికి చెందిన, ప్రస్తుతం ఏలేశ్వరం కాలేజీ రోడ్డులో నివాసం ఉంటున్న పందిరి వెంకటనారాయణ అలియాస్ నారి అలియాస్ బుచ్చి చిన్న నాటి నుంచి జూదం, మద్యం, చెడు వ్యసనాలకు అలవాటు పడ్డాడు. అవసరమైన డబ్బు కోసం 15 ఏళ్ల వయస్సు నుంచి చుట్టుపక్కల గ్రామాల్లో సైకిళ్లు దొంగిలించడం మొదలు పెట్టాడు. అలా ఒకటి.. రెండు కాదు.. ఏకంగా 57 చోరీలకు పాల్పడ్డాడు. మైనర్‌గా చోరీ కేసులో పట్టుబడి జువెనైల్ హోమ్‌కు వెళ్లాడు. బయటకు వచ్చి మళ్లీ అదే బాట పట్టాడు. జైలుకు వెళ్లినా మార్పు రాకపోగా తోటి నేరస్తులతో స్నేహం పెంచుకున్నాడు. ఇనుప రాడ్లతో ఇంటి తాళాలు తీయడంలో నైపుణ్యం సాధించాడు.

ఒంటరిగా ఏలూరు, పశ్చిమ, తూర్పు, కోనసీమ జిల్లాల్లో తాళం వేసిన ఇళ్లలో చొరబడి విలువైన బంగారు ఆభరణాలు దోచుకున్నాడు. చోరీలకు అలవాటు పడి.. వచ్చిన సొత్తు ఓ ఫైనాన్స్‌లో తనఖా పెట్టి ఆ నగదుతో జూదం, క్రికెట్ బెట్టింగ్ ఆడటం పరిపాటైంది. ఇటీవల ఉండ్రాజవరానికి చెందిన ఎస్.విజయలక్ష్మి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి 103 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ చేసిన కేసులో సీఐ తిలక్ బృందం దర్యాప్తు చేపట్టి వేలిముద్రల ఆధారంగా పందిరి వెంకటనారాయణను అరెస్టు చేశారు. ఉండ్రాజవరం, సమిశ్రగూడెంలో మూడేసి, పెనుమంట్రలో 2, అయినవల్లి, పెరవలి, రావులపాలెం, భీమడోలులో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 12 చోట్ల చోరీలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. సుమారు రూ.50 లక్షలు విలువ చేసే 630 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.3.60 లక్షలు విలువచేసే 4 కేజీల వెండి వస్తువులు, రూ.లక్ష నగదు అతడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఏఎస్పీలు మురళీకృష్ణ, సుబ్బరాజు, అర్జున్, డీఎస్పీలు విద్య, దేవకుమార్, సీఐలు తిలక్, కాశీవిశ్వనాథం పాల్గొన్నారు.

### అచ్యుతాపురం సెజ్లో బుచ్చియ్యపేట యువకుడు మృతి

బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- అచ్యుతాపురం సెజ్ లో జరిగిన ప్రమాదంలో మండలంలోని నీలకంఠాపురం గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల అందించిన వివరాలిలా ఉన్నాయి. మంగళవారం ఆస్టర్ ఇండస్ట్రీస్లో విధి నిర్వహణలో ఉండగా పడాల హరినాథ్ (23) పై ప్రమాదవశాత్తు రసాయన పదార్థాలు పడి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన హరినాథుని విశాఖలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సకి చేర్పించారు. పరిస్థితి విషమించి అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు, వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాదం నెలకొంది.మృతుడి కుటుంబాన్ని కంపెనీ యాజమాన్యం ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. కాగా పరవాడ ఏరియా సెజ్లలో వరుస ప్రమాదాలతో కార్మికులు భయాందోళన చెందుతున్నారు.

## అక్రమ క్వారీలపై చర్యలు తీసుకోవాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):- అనకాపల్లి మండలం ఊడేరు గ్రామం సర్వే నెంబర్ 211 జగదాంబ క్వారీ యాజమాన్యం అక్రమంగా మట్టితో కరెంటు పోల్స్, కరెంట్ వైర్లు దాకా మట్టితో కప్పి వేయడంతో మేతకి వెళ్ళిన మేకలు తగిలి మృతి చెందడం జరిగింది. వీటిని పరామర్శించిన విశాఖ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార శాఖ యూనియన్ చైర్మన్ గంటా శ్రీరామ్, అనకాపల్లి మండలంలో క్వారీల యజమానులు ఆగడాల రోజు రోజుకి మితిమీరిపోతున్నాయని మనుషులు చనిపోయిన, జీవాలు చనిపోయిన నిర్లక్ష్యంగా వ్యవరిస్తురన్నారు. జగదాంబ క్వారీ యాజమాన్యం ప్రభుత్వ అధికారులైన మైనింగ్, పోలీస్, రెవిన్యూ, ఎలక్ట్రిసిటీ, అధికారులు నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించడంతో యాజమాన్యం కొండలను కబ్జా చేసి అక్రమంగా కరెంటు లైన్స్‌ని కూడా ఆక్రమించడంతో ఇటువంటి ప్రమాదం జరిగిందన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాళ్ళ తెలయ్యబాబు, సోసైటీ అధ్యక్షులు జమ్మి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21వ తేదీన ఐ టి డి ఏ పాలకవర్గ సమావేశం

### ఐటీడీఏ ఇన్చార్జి పీవో జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ



పాడేరు/జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ పాలకవర్గ సమావేశాన్ని ఈనెల 21వ తేదీన ఉదయం 11.00 గంటలకు నిర్వహిస్తున్నామని ఐటీడీఏ ఇంచార్జ్ పీవో , జాయింట్ కలెక్టర్ డా.ఎం జె అభిషేక్ గౌడ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి, పార్లమెంట్ సభ్యులకు, జిల్లా పరిషత్ అధ్యక్షులకు, ఎమ్మెల్సీలకు, శాసనసభ్యులకు మండల పరిషత్ అధ్యక్షులకు, జడ్పిటిసి లకు సమాచారం పంపించామని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఐటిడిఏ పాలకవర్గ సమావేశానికి ఈనెల 21వ తేదీన ఉదయం 11 గంటలకు హాజరుకావాలని కోరారు.

## కదిలే పెట్రోల్ బంకు.. అందులోనే రీడింగు

కురిచేడు: ఇప్పటి వరకు మనం నిర్దేశిత స్థలంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులనే చూశాం. వాహనంలో ఇంధనం నింపుకోవాలంటే అక్కడికే వెళ్తుంటాం. అందుకు భిన్నంగా కదిలే పెట్రోల్ బంకు వచ్చిందిప్పుడు. కనిగిరి పరిధిలోని నరవాడకు చెందిన ఓ వ్యక్తి.. ఓ మినీ ట్యాంకర్‌ను కొనుగోలు చేసి, అందులోనే పెట్రోల్ పంపింగ్, రీడింగ్ యంత్రాలు అమర్చుకున్నారు. పరిశ్రమలు, వివిధ సంస్థల వద్దకు వాహనంతో వెళ్లి అవసరమైన పెట్రోల్, డీజిల్ సరఫరా చేస్తున్నారు. ఈ మినీ వ్యాన్ ట్యాంకర్ సామర్థ్యం 3,000 లీటర్లు. రిలయన్స్ సంస్థ కురిచేడు మండలం గంగదొనకొండ గ్రామ పరిధిలో బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఇందుకుగాను పెద్ద సంఖ్యలో ఇక్కడ పొక్లెయిన్లు, జేసీబీలు, లారీలు, ట్రాక్టర్లతో పనులు చేస్తున్నారు. ఆయా వాహనాలకు అవసరమైన ఇంధనాన్ని కదిలే బంకు ద్వారా సరఫరా చేస్తున్నారు.

## కార్యకర్తల కృషితోనే కూటమికి అధికారం

### టిడిపి పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి




జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- కార్యకర్తల ఐక్య కృషితోనే కూటమి అధికారంలోకి వచ్చిందని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. పాడేరులో కార్యకర్త అధినేత కార్యక్రమం గిడ్డి ఈశ్వరి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మధ్యాహ్నం కార్యకర్త అధినేత కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కార్యకర్తలు తమ సమస్యలను తెలియజేసుకునేలా వినతులు స్వీకరించారు. నియోజకవర్గం నుంచి వచ్చిన ప్రతి కార్యకర్త తమ సమస్యలను తెలుసుకునేలా వ్యక్తిగతంగా వారితో గిడ్డి ఈశ్వరి మాట్లాడారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ కార్యకర్తల కృషితోనే నాటి నుంచి నేటి వరకు పార్టీ బలమైన నిర్మాణం జరిగిందన్నారు. 44 ఏళ్ల తెలుగుదేశం పార్టీ తెలుగు రాష్ట్రాల్లో అత్యంత బలంగా ఉందంటే కార్యకర్తల వల్లే సాధ్యమైందని తెలిపారు. కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పాడేరు నియోజకవర్గంలో కార్యకర్తలకు ఏ సమస్య ఉన్న తనకు స్వయంగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎంవిఎస్ఎస్ ప్రసాద్, టిడిపి రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షులు గోవింద మాస్టర్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొర్ర నాగరాజు,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బొర్ర విజయ రాణి, తెలుగు యువత అధ్యక్షుడు దప్పోడి వెంకటరమణ (బుజ్జి), జి.మాడుగుల పార్టీ అధ్యక్షులు కొండలరావు, క్లస్టర్ దొరబాబు, రాంబాబు, నలిని పాండురాజు, చిరంజీవి, పాడేరు ఎంపీపీ కనకరత్నం,మాజీ ఎంపీపీ రమణమూర్తి ఎంపిటిసి ఉషారాణి,టిడిపి నాయకులు కిముడు విశ్వ భీమ్ బాబు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 12న విద్యుత్తు ఉద్యోగుల ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి



కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- విద్యుత్ రంగ ప్రైవేటీకరణ ఆపాలని , పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్య లపై ఈ నెల 12న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ మరియు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ప్రాంతీయ సదస్సు ను జయప్రదం చేయాలని ఈరోజు వారాడ లో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పోస్టరు, కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర నాయకులు, ప్రాంతీయ నాయకులు హాజరవుతున్నారని విద్యుత్తు పర్మినెంట్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. ఏప్రిల్ 12వ తేదీ ఉదయం 10 గంటలకు విశాఖపట్నంలోని దాబా గార్డెన్స్ లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఈ సదస్సు జరుగుతుందని వారు తెలిపారు.ఉద్యోగుల , కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికై, విద్యుత్ రంగంలోవివిధ విభాగాలలో తీసుకు వస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఈ సదస్సు జరుగుతుందన్నారు. రోజురోజుకు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వేతనాలు మాత్రం పెరగటంలేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా పిఆర్సిఇవ్వాలి, కనీసం డిఎ అయినాయాడ్ చెయ్యాలని, సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా "సమాన పనికి సమాన వేతనం" ఇవ్వాల నీ డిమాండ్ చేశారు. ఇపిడిసిఎల్ పరిధిలో ట్రాన్స్ కో, జెన్ కో, డిస్కంలలో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ కార్మికులందరూ పాల్గొనిజయప్రదం చెయ్యవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేపాడ సత్యనారాయణ, రీజనల్ సెక్రటరీ ప్రేమ చంద్రశేఖర్, బి. రాము, ఎన్. అవతారం, టి. శేసు, సిఐటియు జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు, ఎస్వీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కాలేజీలో చదువుకున్నవారి కే ఉత్తమ భవిష్యత్తు...

### గ్రామాల్లో కాంపెయినింగ్ చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు



బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- ప్రభుత్వ కాలేజీలో చదువుకున్నవారే ఉత్తమ భవిష్యత్తును పొంది ఉన్నారని వడ్డాది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వైవిఎల్ అన్నపూర్ణ తెలిపారు. బుచ్చయ్యపేట మండలం వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు 2025 - 2026 ఇంటర్ ప్రథమ సంవత్సర%శీ% విద్యార్థుల ప్రవేశాలు భాగంగా ముకుందపురం, ఆర్. భీమవరం గ్రామాల్లో కాంపెయినింగ్ చేశారు. ఈ గ్రామం లో పది మంది విద్యార్థులు కళాశాల లో జాయినింగ్ కు సముఖం వ్యక్తం చేశారు. ఈ విధంగా కళాశాల అధ్యాపకులు టీమ్ లాగా ఏర్పడి రోజూకొక గ్రామం పర్యటన చేసి విద్యార్థులకు ప్రభుత్వ కళాశాల పట్ల మక్కువ పెంచుతున్నారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కళాశాల లో జాయిన్ అయితే వారికి పాఠ్య పుస్తకాలు, నోట్స్ పుస్తకాలు, బ్యాగ్, మధ్యాహ్నం భోజనం వసతి సౌకర్యాలు ఉన్నాయని అధ్యాపకులు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ఈ కాంపెయినింగ్ లో కళాశాల హిందీ అధ్యాపకులు ఇ. నరసింహ మూర్తి, కామర్స్ అధ్యాపకులు శ్రీనివాస్, ముత్యాలమ్మ, నారిబాబు తదితరులు టీమ్స్ కాంపెయినింగ్ చేస్తున్నారు.

## మీనం కన్నా వేగం









ఏలూరు: ఈ బాలలు ఈత కొలనులో దిగారంటే మీనం కన్నా వేగంగా దూసుకు వెళుతుంటారు. నగరానికి చెందిన పలువురు బాలబాలికలు చదువుతో పాటు ఈత క్రీడలో రాణిస్తున్నారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బహుమతులను సాధించారు. రాబోయే రోజుల్లో మరిన్ని బహుమతులను తమ ఖాతాలో జమ చేసుకుంటామని ఈ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇందు కోసం స్థానిక ఏఎస్ఆర్ మైదానం సమీపంలోని బిశ్వనాథ్ భర్తియా ఈత కొలనులో నిత్యం సాధన చేస్తున్నారు. ఈత శిక్షకుడు గణేశ్ వీరికి మెలకువలు నేర్పిస్తున్నారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ.. ఈ బాలుడి పేరు స్వామినాయుడు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పలు ప్రాంతాల్లో జరిగిన ఈత పోటీల్లో పాల్గొని బహుమతులను అందుకున్నాడు. జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో జూనియర్ల విభాగంలో రెండు సార్లు బహుమతులను సాధించాడు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో అత్యంత వేగంగా ఈదడం ద్వారా రికార్డు సాధించాడు. 35వ జాతీయ దక్షిణ జోన్ ఈత ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని 50 మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో కాంస్య పతకాన్ని సాధించాడు. ఒలింపిక్స్‌లో పాల్గొనాలనేది ఈ బాలుడి ఆశయం.

సాధనతో బహుమతులు.. ఈ బాలిక పేరు ఎండీ సిద్రా. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో కొలనులో సాధన చేయడం ద్వారా పథకాలను సాధించడంలో మెలకువలను నేర్చుకుంటోంది. విజయవాడలో జరిగిన 'ఖేలో ఇండియా' ఈత పోటీల్లో 200 మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాన్ని, నగదు పురస్కారాన్ని అందుకుంది. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో బహుమతులను సాధించింది. ఒలింపిక్స్‌లో పాల్గొని భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపజేయాలనేది తన ఆశయమని తెలిపింది.

బహుమతుల వెల్లువ.. ఈమె జె.యశస్విని. 'ఖేలో ఇండియా' పేరిట విజయవాడలో నిర్వహించిన ఈత పోటీల్లో పాల్గొని 200 మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకం అందుకొంది. రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల్లో పాల్గొని బహుమతులను సాధించింది. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొని భారతదేశం తరపున పతకాలను సాధించాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది.

## సాంప్రదాయ, సురక్షిత విధానంలో మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించాలి

### జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- సాంప్రదాయ, సురక్షిత విధానంలో మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలో 12500 మంది రైతులు 20 వేల ఎకరాలలో మామిడి పంటను సాగుచేస్తున్నారని, సుమారు 50 వేల మెట్రిక్ టన్నులు పంటను ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. ఉద్యానశాఖ అధికారులు పండ్లను మగ్గబెట్టే సురక్షిత విధానాలపై రైతులకు, వ్యాపారులకు తెలియజేయాలని, సబ్బవరం మండలం పినగాడి వద్దగల రయిపనింగు ఛాంబర్లను వినియోగించుకొనే విధంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ముఖ్యంగా మామిడి పండ్ల సీజను మొదలవుతున్న కారణంగా మానవులకు హానికలిగించే కాల్షియమ్ కార్బైడ్ ఉపయోగించి పండ్లు మగ్గబెట్టెవిధానాన్ని పూర్తిగా అరికట్టాలని తెలిపారు.అందుకుగాను రైతులకు, అవగాహన కల్పించాలని,వ్యాపారులకు కార్బైడ్ వినియోగిస్తే తీసుకొనే చర్యలను గూర్చి తెలియజేయాలని తెలిపారు. ఆహార భద్రతా శాఖ సిబ్బంది అధికంగా శాంపిల్స్ సేకరించాలని, కార్బైడ్ వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయాన్నారు. జిల్లా పంచాయతీ శాఖ, మునిసిపల్ సిబ్బంది చిన్న వ్యాపారులకు కార్బైడ్ వినియోగం వలన కలిగే అనర్ధాలను తెలియజేయాలని, రవాణాశాఖ సిబ్బంది మామిడి పండ్ల రవాణా వాహనాలను తనిఖీ చేయాలన్నారు.నర్సీపట్నం మరియు పాయకరావుపేట మార్కెట్ యార్డులు, విశాఖపట్నం రైతుబజార్లలో గల రయిపెనింగు చాంబర్లను వెంటనే వినియోగం లోనికి తీసుకురావాలని మార్కెటింగు శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## డీసీసీ ఉపాధ్యక్షుడిగా సయ్యపురెడ్డి సత్యనారాయణ

### అభినందించిన మీసాల సుబ్బన్న



బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా వడ్డాదికి చెందిన సయ్యపురెడ్డి సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షులు మీసాల సుబ్బన్న నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గురువారం వడ్డాదిలో స్థానిక విలేకరులతో సత్యనారాయణ మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం తనకిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనకు ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఏఐసీసీ సి పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏపీసీసీ అధ్యక్షులు వైయస్ షర్మిలారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్నకు కృతజ్ఞతలు తెలిపారు. సత్యనారాయణ సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం వడ్డాది టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. గతంలో జెడ్పీటీసీగా పోటీ చేసారు.

## అంబేద్కర్ కాలనీలో ఎన్ఆర్ఇజిఎస్ రోడ్డు పనులు ప్రారంభం



వి.మాడుగుల,(విశాఖ సమాచారమ్):- మాడుగుల కేంద్రంలో అంబేద్కర్ కాలనీలో రోడ్డు సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. గురువారం ప్రభుత్వం అందించిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో స్థానిక అంబేద్కర్ కాలనీకి సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూటమి సీనియర్ నాయకులు పుప్పాల అప్పలరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల గ్రామ ఉపసర్పంచ్ జవ్వాది వరహాలు, గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ రంజిత్ వర్మ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరువాడ ఈశ్వరరావు, సూర్యనారాయణరాజు, అంబేద్కర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కాలేజీలో విద్యార్థులకు సకల సౌకర్యాలు

కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- ప్రభుత్వ గవర్నమెంటు కాలేజీలో చదువుకున్న విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని పదో తరగతి పాస్ అయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక గవర్నమెంట్ కాలేజీ ప్రిన్సిపల్ ఎస్ నాగమణి కోరారు. ఈ మేరకు గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ కాలేజీలో ఎంపీసీ బైపిసి సీఎసిహెచ్ఈసి గ్రూపులు తెలుగు మరియు ఇంగ్లీష్ మాధ్యమంలో జరుగుతున్నట్లు తెలిపారు సైన్స్ విద్యార్థులకు రూ.2,048లు ఆర్ట్స్ విద్యార్థులకు రూ. 1,418లు నామమాత్ర ఫీజులే వసూలు చేస్తున్నట్లు తెలిపారు. కాలేజీలో చేరే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు స్కూల్ బ్యాగ్ అంత చేయడంతో పాటు మధ్యాహ్న భోజన పథకం కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్యా క్రమశిక్షణ కోసం ప్రభుత్వ చేరి విద్యార్థినీ విద్యార్థులు తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి కోరారు.

## పాఠశాలల సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే గంటా హామీ





విశాఖపట్నం/ఎండాడ, (విశాఖ సమాచారమ్):- ఎండాడ, గొల్లలపాలెం పాఠశాలలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. రెండు పాఠశాలల్లోనూ ప్రాథమిక పాఠశాల అడ్మిషన్ల తీసుకోవడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రుల్లో అయోమయం నెలకొంటుందని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గొల్లలపాలెం పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. గొల్లలపాలెం పాఠశాల భవనం ముందు శిథిలావస్థలో ఉన్న తుఫాను షెల్టర్ ను తొలగించాలని అధికారులను ఆదేశించారు.

**రైతు బజార్ స్థల పరిశీలన**

ఎండాడలో రైతు బజార్ ఏర్పాటుకు అనువుగా ఉన్న ప్రాంతాలను ఎమ్మెల్యే గంటా పరిశీలించారు. సుభాష్ నగర్ లోని ఖాళీ స్థలంతో పాటు పార్కు స్థలాన్ని కూడా చూశారు. ఈ ప్రాంత ప్రజలు ఎప్పటినుంచో కోరుతున్న రైతుబజార్ ఏర్పాటుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రయత్నాలు వేగవంతం చేశారు. స్థలం ఎంపిక పూర్తయిన తర్వాత సాధ్యమైనంత త్వరగా రైతుబజార్ అందుబాటులోకి తీసుకు వస్తామని గంటా శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.

**పారిశుద్ధ్య నిర్వహణపై ఆగ్రహం**

ఎండాడ రాజీవ్ నగర్ లో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుద్ధ్యం నిర్వహణ పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్రెయిన్లలో నిలిచిపోయిన మురుగు గురించి ఫిర్యాదు చేసినా జీవీఎంసీ పట్టించుకోవడం లేదని స్థానిక మహిళలు చెప్పగా సంబంధిత సిబ్బందిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. మురుగు ఎలా నిలిచిపోయిందో చూడకుండా కళ్లు మూసుకుపోయాయా అని తీవ్ర స్వరంతో శానిటరీ ఉద్యోగిని మందలించారు. అనంతరం తాగునీటి సరఫరా సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నీటి ఎద్దడి మరీ ఎక్కువగా ఉంటే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చెట్టిపల్లి గోపీ, శాఖారి శ్రీనివాస్, సారిపల్లి శ్రీను, లొడగల రామ్మోహన్, మంగాదేవి, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## కొత్త వీధి స్మశానం నుంచి జంక్షన్ వరకు బీటీ రోడ్డు ఏర్పాటు

### సైడ్ కాలువలకు రూ.1.35 కోట్ల తో త్వరలో నిర్మాణం : చింతకాయల విజయ్



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):- మున్సిపాలిటీ అభివృద్ధికి మరో మైలురాయి 6వ, 7వ, 9వ వార్డుల్లో చేపట్టిన సీసీ రోడ్లు, కాలువల పనులకు గురువారం ప్రారంభ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ధార్మిక భాగస్వామి పద్మావతి, టిడిపి నాయకుడు చింతకాయల విజయ్ పాల్గొన్నారు. మహిళలు హారతులతో స్వాగతం పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానికులు పెద్దఎత్తున హాజరై అభివృద్ధి పట్ల తమ అనుబంధాన్ని చాటిచెప్పారు.ఈ సందర్భంగా 9వ వార్డులో పలు శంకు స్థాపనలు ప్రారంభించారు. చింతకాయల విజయ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో 9వ వార్డులో రోడ్లు వేసే పరిస్థితి లేకపోయిందని, అప్పటి పాలకులు ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే స్పీకర్ అయ్యన్నపాత్రుడు సుమారు రూ. 20 కోట్లు నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి తీసుకువచ్చిన ఘనత ఆయనదే అని చెప్పారు.బొడ్డుపల్లి ట్యాంక్ బండ్ వద్ద నాసిరకంగా నిర్మించిన రోడ్లపై తీవ్ర విమర్శలు చేశారు.అక్కడ కట్టిన విగ్రహాలు ఇప్పటికే వాలిపోతున్నాయని, ఒక కల్వర్టు కన్నం పడటాన్ని ప్రస్తావించారు. రోడ్డు వెడల్పు సరైన ప్రణాళిక లేకుండా 30 శాతం నాణ్యతలేని విధంగా చేపట్టినట్లు ఆరోపించారు. గత ప్రభుత్వం నర్సీపట్నం ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు. రూ. 1.35 కోట్లతో కొత్త వీధి స్మశానం నుండి కొత్త వీధి జంక్షన్ వరకు బీటీ రోడ్డు, ఇరుపక్కల కాలువల నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని వెల్లడించారు. గత ప్రభుత్వం లా నాసిరకంగా కాకుండా నాణ్యతతో కూడిన నిర్మాణాలు జరుగుతాయని తెలిపారు. 9వ వార్డులో మిగిలిన రోడ్లను రాబోయే నాలుగు సంవత్సరాలలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.నర్సీపట్నం ట్యాంక్ బండ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కళగా అభివర్ధించీ, దాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూ. 4.5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, మరిన్ని నిధులు త్వరలో వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మున్సిపాలిటీ అధికారులు పందులపై దృష్టి సారించాలని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వాటి పెంపకదారులపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు టిడిపి ఇన్చార్జ్ రుత్తల కృష్ణ, వార్డు కౌన్సిలర్ సౌజన్య, జనసేన టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్, ఇతర వార్డు కౌన్సిలర్లు, టిడిపి-జనసేన నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో హెూమ్ స్టేలు ఏర్పాటు

- కురిడి గ్రామంలో 15 హెూమ్ స్టేలు
- ప్లాస్టిక్ సంచులు విక్రయిస్తే దుకాణం సీజ్
- జిల్లాలో శిల్పారామం ఏర్పాటుకు భూ పరిశీలన జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



పాడేరు, (విశాఖ సమాచారమ్):- పర్యాటకులకు గిరిజన గ్రామాల్లో హెూమ్ స్టేలు ఏర్పాటు చేస్తే గిరిజనుల అభివృద్ధికి దోహద పడతాయని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. హెూమ్ స్టేల వలన ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. కొత్తగా ఇళ్లు నిర్మించుకునే లబ్దిదారులు పాత గృహాలను తొలగించకుండా కొత్త గృహాలను నిర్మించుకోవాలన్నారు. పాత ఇళ్లను హెూమ్ స్టేలకు అనుకూలంగా అభివృద్ధి చేయాలన్నారు. హెూమ్ స్టేలలో పర్యాటకులకు గిరిజన వంటల రుచులను చూపించాలన్నారు. గురువారం తాహాశీల్దారులు, ఎంపిడి ఓలు, పర్యాటక శాఖ, అటవీ శాఖ అధికారులతో పర్యాటక అభివృద్ధి లో భాగంగా గిరిజన ప్రాంతాలలో పర్యాటకులు హెూమ్ స్టే ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుంబ్రిగుడ మండలం కురిడి గ్రామంలో 15 హెూమ్ స్టేలు ఏర్పాటు చేయడానికి అవసరమైన గిరిజన గృహాలను గుర్తించాలన్నారు. హెూమ్ స్టేలకు సెర్ప్ ద్వారా ఆర్థిక సహాయ అందిస్తామన్నారు. సామాజిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. చింతపల్లి మండలంలో తాజంగి, లంబసింగి గ్రామాలలో ఎన్ని గృహాలను గుర్తించారని ఎంపిడిఓ ను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో శిల్పారామం ఏర్పాటు చేయడానికి పాడేరు, హుకుంపేట మండలాల్లో 25 ఎకరాల భూమిని గుర్తించాలని చెప్పారు. షెడ్యూలు ఏరియా లోని పర్యాటక ప్రాంతాలు కలుషితం కాకుండా ఒక సారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువుల విక్రయించే షాపులను తనిఖీ చేసి సీజ్ చేయాలన్నారు. ప్లాస్టిక్ నిషేదం పై చెక్ పోస్టులు ఏర్పాటుపై ఆరా తీసారు. సచివాలయం సిబ్బంది, ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించాలన్నారు. అరకువ్యాలీ, రంపచోడవరం, పాడేరు, అడ్డతీగల, రాజవొమ్మంగి మండల కేంద్రాలలో ప్రధాన రహదారులను ఆక్రమించి రవాణాకు ఇబ్బందులు కలిగిస్తున్నారని అటువంటి వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ చట్టాలను సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. పోలీసులు, రెవెన్యూ, పంచాయితీ అధికారులు దురాక్రమణలపై తనిఖీలు చేసి నోటీసులు జారీ చేయాలన్నారు. పర్యాటకు ప్రాంతాలను గుర్తించి పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టిన ప్రక్రియపై ఆరా తీసారు. రూర్బన్ కింద జిల్లా పరిషత్ నుండి నిధులు మంజూరు గురించి అడిగి తెలుసు కున్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం పి ఓ కె. సింహచలం ,రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, డి ఎఫ్ ఓ పి.వి. సందీప్ రెడ్డి, డి ఆర్ డి ఏ పిడి వి.మురళి, సిపిఓ ఎస్. ఎస్. ఆర్. కె. పట్నాయక్, డిటి ఓ దాసు, అరకు వ్యాలీ మ్యూజియం క్యూరేటర్ మురళి, 22 మండలాల ఎంపిడి ఓలు, తాహాశీల్దారులు, ఇ ఓ పి ఆర్ డిలు, ఎపి ఎఫ్ డిసి, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డాది లో చలివేంద్రాన్ని ప్రారంభించిన వైస్ ఎంపీపీ

బుచ్చయ్యపేట,(విశాఖ సమాచారమ్):- మండలంలోని వైస్ ఎంపీపీ దొండా నారాయణమూర్తి తల్లితండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా వడ్డాది లో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. కీర్తిశేషులు దొండ నారిబాబు సత్యనారాయణమ్మ పుణ్య దంపతుల జ్ఞాపకార్థం గా గత 12 సంవత్సరాలుగా వడ్డాది జంక్షన్ లో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని ప్రతి ఏటా వేసవికాలంలో ఈ నాలుగు నెలలు ఎండ దృష్టిలో పెట్టుకొని.పాద చోరులకి. వాహనదారులకి జంక్షన్ మీదుగా రాకపోకలు సాగించిన ప్రజలకి సౌకర్యార్థం చలివేంద్ర ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వైస్ ఎంపీపీ దొండ నారాయణమూర్తి తెలిపారు ఈ కార్యక్రమంలో కోవెల జనార్దన్ రావు. పలుకూరి బంగారాజు. సయ్యపు రెడ్డి శ్రీనివాసరావు. పల్లెలు జోగారావు . దొండా గోదావరి బాబు. సయ్యపు రెడ్డి రాజా. గుమ్మడి ప్రసాద్. దొండ గణేష్. కోవెల సత్యనారాయణ. పినపాత్రుని రమణబాబు. దొండ వరహాలు బాబు. అడప వరహాలు బాబు. కోవెల జయ బాబు. ఆ దత్రావ్ రాజా. దొరబాబు.తెప్పల నాగేష్.గండి బోయిన శ్రీనివాసరావు షేక్ అప్ప సాయిబు షేక్ అమీన్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- గురువారం ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్, విశాఖపట్నం బి.అప్పలనాయుడు, ఏపీఎస్ఆర్టీసీ ద్వారకా బస్ స్టేషన్ కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు సిబ్బందికి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్రలో ముఖ్య కూడలి ద్వారకా బస్ స్టేషన్‌లో ఈ వేసవి కాలంలో ఈ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం మొదటగా ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది సహకారంతో మొదలు చేస్తున్నావు అని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని బస్ స్టేషన్ లో కూడా విశాఖ జిల్లాలో ఈ చలివేంద్రులు ముఖ్య వేళల్లో ఉండునని దాతలు కూడా వచ్చి బస్ స్టేషన్ బస్టాపుల్లో కూడా చలివేంద్రియాలు ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు ఉపయోగకారిగా ఉంటాదని తెలియజేసినారు ప్రతి సంవత్సరము చలివేంద్రియాలు ఏర్పాటు చేశారు విధంగా మిగతా దాతలు కూడా చేస్తే బాగుంటుందని తెలియజేశారు ఈ సందర్భంగా ద్వారకా బస్ స్టేషన్ డిప్యూటీ సిటిఎం జి. సత్యనారాయణ, ఏటీఎం పి.బి.ఎమ్.కె.రాజు, సిబ్బంది సూపర్వైజర్స్ అందరూ పాల్గొన్నారు.

## అర్జున్ బాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు



దొమ్మేరు, (విశాఖ సమాచారమ్):- కొవ్వూరు మాజీ శాసన సభ్యులు , ఆంధ్రా షుగర్స్ మాజీ చైర్మన్ కీ". శే పెండ్యాల కృష్ణ బాబు ముద్దుల మనువడు, టిడిపి నాయకులు రాజీవ్ కృష్ణ తనయుడు అర్జున్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలను టీడీపీ నాయకులు , కార్యకర్తలు తెలియజేస్తున్నట్లు రాజీవ్ యువసేన ప్రతినిధి కొల్లి చిన్నబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అగ్ని ప్రమాదంలో సరుగుడు తోటలు దగ్ధం

### నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సర్పంచ్ శ్రీను విజ్ఞప్తి



బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- మండలంలోని చింతపాక గ్రామ పంచాయితీ పరిధిలో బుధవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి సరుగుడు తోటలు కాలి బూడిద అయ్యాయి. దీనితో రైతులు కు తీవ్ర నష్టం వాటిల్లింది. చింతపాక గ్రామానికి చెందిన రైతులు, సమీప గ్రామాలకు చెందిన 30 మంది రైతులు కు చెందిన సుమారు 40 ఎకరాల మూడు సంవత్సరాల ఎదుగుదల కలిగిన సరుగుడు తోటలు అగ్ని కి అహుతి అయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదం సంబవించినట్లు ప్రాథమిక అంచనా వేశారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అగ్ని మాపక దళానికి సమాచారం అందించిన ఫైర్ ఇంజన్ వెళ్లే దారి లేక మంటలను అదుపు చేయడానికి అవకాశం ఫైర్ ఇంజన్ సిబ్బంది ఏమి చేయలేకపోయారు. అప్పటికే గ్రామ సర్పంచ్ గోలజానా శ్రీను, కూటమి నాయకులు సహకారం తో కలసి మంటలను అదుపు చేయగలిగారు. ఈ అగ్ని ప్రమాదం లో రైతులు సలాది నూకాలమ్మ, ఎకరా నరేష్, తరుణం దుర్గమ్మ రెండు ఎకరాలు, సలాది సెల్లిబాబు ఎకర సలాది సత్తిబాబు ఎగర సకరు అర్జున ఎగర సలాది సత్యం ఎకరా సలాది నాగరాజు ఎకరా గద్దె సూరిబాబు ఎకరా సలాది నాగరాజు ఎగర బండారి సత్యవతి ఎకరా సలాది సాంబయ్య ఎకరా సల జగ్గారం ఎకరా బొగ్గి అప్పారావు ఎకరా సలది అప్పారావు 8 సెంట్లు సలాది దుర్గయ్య ఎగర విరోజ్ సచ్చివేణి సలాది నాగరాజు సలాది వరాలమ్మ 50 సెంట్లు ఏంటి సత్తిబాబు 50 సెంట్లు చెందిన సరుగుడు తోటలు కాలి బూడిద అయ్యాయి. అలాగే రెండు వ్యవసాయ బోర్లు కూడా కాలిపోయాయి. నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ గోలజానా శ్రీను విజ్ఞప్తి చేశారు.

## ఉపాధ్యాయ సంఘాలకు కేటాయించిన స్థలాలు అమ్మకం సరికాదు



బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- వడ్డాది పంచాయితీ దొరబాబు కాలనీలో ఉపాధ్యాయ సంఘానికి కేటాయించిన గ్రామ కంఠం స్థలాన్ని అమ్మకం చేపట్టారని ఉప సర్పంచ్ దాడి సూర్య నాగేశ్వరరావు, టీడీపీ టౌన్ అధ్యక్షుడు దొండా నరేష్, జనసేన సీనియర్ నేత అడపా నరసింహమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. సత్యనారాయణ ఆరోపించారు. గురువారం సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. 1999లో సర్వేనెంబర్ 49లో 3 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి కేటాయించారు. సంబంధిత స్థలంలో భవనం కట్టుకొని సంఘ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి వీలుగా అప్పటి ప్రభుత్వంలో ఏపీటీఎఫ్ సంఘం పేరిట పట్టా మంజూరు చేశారన్నారు. సంబంధిత స్థలాన్ని ఇటీవల స్థానికంగా ఓ ప్రైవేటు వ్యక్తికి ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు అమ్మకం చేపడుతున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయ సంఘానికి కేటాయించిన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మడం నిషేధం అన్నారు. ఒకవేళ భవనం నిర్మించకపోతే ఆ స్థలాన్ని పంచాయితీకి అప్పగించాలని ప్రజాప్రయోజనాలకు వినియోగిస్తామన్నారు. ఎవరైనా ఈ స్థలాన్ని కొనినా, అమ్మినా చెల్లుబాటు కాదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు భవనం నిర్మించుకోకపోతే స్థలాన్ని తక్షణమే పంచాయతీకి అప్పగించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎస్.మాధవరావు, ఎస్ఎంసి చైర్మన్ కోవెల వెంకటరమణ, తలారి శంకర్, అక్కిరెడ్డి కనక, సూరిబాబు పాల్గొన్నారు.

# క్రీడా సమాచారమ్

## 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్.. అమెరికా ఫిక్స్..

**ఇంటర్నెట్ డెస్క్:** ఒలింపిక్స్‌లో ఆరు జట్లతో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు. క్వాలిఫికేషన్ ప్రక్రియను త్వరలోనే ప్రకటించనున్నారు. విశ్వ క్రీడా సంబరం ఒలింపిక్స్‌లో శతాబ్దకాలం తర్వాత క్రికెట్‌కు మళ్లీ చోటు దక్కిన సంగతి తెలిసిందే. దాదాపు 128 ఏళ్ల తర్వాత 2028లో జరగబోయే లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ భాగం కానుంది. ఈ పోటీల నిర్వహణ కోసం ఇప్పటికే కసరత్తు మొదలైంది. కాగా.. ఇందులో ఆరు జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు తాజాగా నిర్ణయించారు. అతిథ్య దేశమైన అమెరికాకు డైరెక్ట్ ఎంట్రీ దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

పురుషులు, మహిళల విభాగాల్లో ఆరేసి జట్లతో టీ20 ఫార్మాట్‌లో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారట. క్వాలిఫికేషన్ ప్రక్రియను ఇంకా నిర్ణయించలేదు. అయితే, ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వనున్న అమెరికాకు తప్పకుండా పోటీల్లో స్థానం ఖరారవుతుందని అంచనాలు వెలువడుతున్నాయి. మిగతా ఐదు జట్ల కోసం ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు సమాచారం. టెస్టులు, వన్డేల్లా కాకుండా.. టీ20 ఫార్మాట్‌లో దాదాపు 100 దేశాలు క్రికెట్ ఆడుతున్నాయి. వీటిలో నుంచి తుది జట్లను ఎంపిక చేయడం సవాల్‌తో కూడుకున్నదే అని నిర్వాహకులు అభిప్రాయపడుతున్నారు.

లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్ కోసం ఈవెంట్ ప్రోగ్రామ్‌ను.. అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ ఎగ్జిక్యూటివ్ బోర్డు బుధవారం ఆమోదించింది. ఈ సమావేశంలోనే క్రికెట్‌లో ఆరు జట్లపై నిర్ణయం తీసుకున్నట్లు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఈసారి మొత్తం 351 మెడల్ ఈవెంట్లు నిర్వహించాలని నిర్ణయించారు. 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌తో పాటు బేస్‌బాల్- సాఫ్ట్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లక్రాస్ (సిక్సస్), స్క్వాష్‌కు కూడా అవకాశం కల్పించిన సంగతి



తెలిసిందే.

**1900.. అదే మొదలు.. చివర..**

1900 ఒలింపిక్స్‌లో క్రికెట్ నిర్వహించారు. అదే తొలిసారి, చివరిసారి కూడా. అప్పుడు డెవాన్ అండ్ సోమర్‌సెట్ వండరర్స్ క్లబ్ (బ్రిటన్), ఫ్రెంచ్ అథ్లెటిక్ క్లబ్ యూనియన్ (ఫ్రాన్స్) మధ్య రెండు రోజుల మ్యాచ్ జరిగింది. అయితే ఈ మ్యాచ్‌లో ఒక్క జాతీయ ఆటగాడూ లేడు. ఈ మ్యాచ్‌లో జట్టుకు 12 మంది చొప్పున ఆటగాళ్లు ఆడటంతో దీనికి ఫస్ట్‌క్లాస్ హోదా కూడా దక్కలేదు. తొలి ఇన్నింగ్స్‌లో బ్రిటన్ 117 పరుగులు చేయగా.. ఫ్రాన్స్ 78 పరుగులకే ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌ను 145/5 వద్ద బ్రిటన్ డిక్లేర్ చేసింది. ఛేదనలో ఫ్రాన్స్ 26 పరుగులకే కుప్పకూలడంతో బ్రిటన్ 158 పరుగుల తేడాతో నెగ్గింది. అప్పుడు బ్రిటన్‌కు రజతం, ఫ్రాన్స్‌కు కాంస్యం అందించారు. ఆ తర్వాత వీటిని పసిడి, రజత పతకాలుగా మార్చారు. ఆ తర్వాత పలు కారణాలతో క్రికెట్‌ను ఒలింపిక్స్ పోటీల నుంచి పక్కనబెట్టారు.

## నేను ఎప్పుడూ ధోనీ ఫ్యాన్‌నే

### అంబటి రాయుడు

**ఇంటర్నెట్ డెస్క్:** టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఎంఎస్ ధోని ని ప్రశంసిస్తూ చేసిన వ్యాఖ్యలపై పలు విమర్శలు వచ్చాయి. వాటిని అతడు ఖండించాడు. తాను ఎప్పటికీ ధోనీకి అభిమాని అని స్పష్టం చేశాడు. మంగళవారం ముల్లాన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలో మ్యాచ్‌కు ముందు హిందీ కామెంట్రీలో రాయుడు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ధోనీని చేతిలో కత్తి పట్టుకున్న యుద్ధ వీరుడితో పోల్చిన తర్వాత కొంతమంది అభిమానులు అతని వ్యాఖ్యలు కాస్త అతిగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. కాగా రాయుడు ఆ విమర్శలకు సమాధానం ఇచ్చాడు.

మ్యాచ్‌లో భాగంగా ధోనీ బ్యాటుతో క్రీజులోకి వస్తున్నప్పుడు... 'ఐసా లగ్‌రహా హై తల్వార్ లేఖర్ ఆ రహేహై ధోనీ. బిల్‌కుల్ చలేగా తల్వార్ ఆజ్.. ధోనీ తల్వార్ చలేగా..' (ధోనీ ఖడ్గాన్ని పట్టుకుని వస్తున్నట్లు ఉంది. ఆ ఖడ్గం కచ్చితంగా ఫలితం సాధిస్తుంది. ధోనీ ఖడ్గం కచ్చితంగా విజయం సాధిస్తుంది) అని అంబటి రాయుడు, నవజ్యోత్ సింగ్ సిద్ధూ తో మైక్ పంచుకుంటూ ఈ వ్యాఖ్యలు చేశాడు. 'ధోనీ క్రికెట్ ఖేల్‌నే ఆయా హై గురూ. యుద్ధ్ లడ్‌నే నహీ!' (ధోనీ క్రికెట్ ఆడటానికి వచ్చాడు. యుద్ధంలో పాల్గొనడానికి కాదు) అని సిద్ధు ఎక్స్ ఖాతాలో అంబటి రాయుడును ఉద్దేశిస్తూ రాశాడు. పలువురు క్రికెట్ అభిమానులు కూడా అంబటి రాయుడును దుయ్యబట్టారు. ధోనీని మరీ ఎక్కువగా పొగిడేస్తున్నాడు అంటూ..



సోషల్ మీడియాలో అతణ్ని ట్రోల్ చేశారు.

'నేను తలా ఫ్యాన్‌ను. ఎప్పటికీ తలా ఫ్యాన్‌నే. ఎవరు ఏం అనుకున్నా.. ఏం చేసుకున్నా ఫర్వాలేదు. దాని వల్ల ఒక్క శాతం కూడా తేడా ఉండదు. కాబట్టి దయచేసి పెయిడ్ ప్రమోషన్లపై డబ్బు ఖర్చు చేయడం మానేసి, ఆ ధనాన్ని దాతృత్వం కోసం వెచ్చించండి. చాలా మంది పేదలు ప్రయోజనం పొందుతారు' అని అంబటి రాయుడు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. మంగళవారం పంజాబ్‌కింగ్స్‌తో, చెన్నై సూపర్ కింగ్స్‌కు జరిగిన మ్యాచ్లో ధోనీ అయిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆ సమయంలో చెన్నై విజయానికి 25 బంతుల్లో 69 పరుగులు కావాల్సిన పరిస్థితి. ఆ సమయంలో ధోనీ కేవలం 12 బంతుల్లోనే 27 పరుగులు చేశాడు. ఇందులో మూడు సిక్స్‌లు, ఒక ఫోర్ ఉన్నాయి. అయినప్పటికీ చెన్నై సూపర్ కింగ్స్ ఈ మ్యాచ్‌లో 18 పరుగులతో ఓడిపోయిన సంగతి తెలిసిందే.

## పృథ్వీషాను గుర్తుచేసుకో.. ఆటపై దృష్టిపెట్టు

### - జైస్వాల్‌కు మాజీ క్రికెటర్ సూచన



**ఇంటర్నెట్ డెస్క్:** రెండేళ్ల క్రితం తన అదిరే ఆటతీరుతో అందరినీ ఆశ్చర్యపరిచిన టీమ్‌ఇండియా యువ కెరటం యశస్వి జైస్వాల్ ప్రస్తుతం ఫామ్‌లో కనిపించడం లేదు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్- గవాస్కర్ ట్రోఫీ లో 3-1 తేడాతో భారత్ సిరీస్ ఓడిపోయిన తర్వాత నుంచి జైస్వాల్ పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నాడు. తాజాగా ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ యువ బ్యాటర్.. పెద్దగా ఆకట్టుకోలేకపోతున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 67 పరుగులు మినహా మిగతా మ్యాచ్‌లో పెద్ద స్కోర్లు చేయడంలో విఫలమయ్యాడు. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ స్పందిస్తూ.. జైస్వాల్‌కు కీలక సూచనలు చేశాడు.

"యశస్వి జైస్వాల్ క్రికెట్ మీద సరిగా ఫోకస్ చేయడం లేదు. ఇదే కొనసాగితే భవిష్యత్తులో బాధపడాల్సి వస్తుంది. పృథ్వీషా నే దీనికి చక్కటి ఉదాహరణ. జైస్వాల్ పరిస్థితి చేయి దాటకముందే క్రికెట్‌ను ప్రేమించు. తిరిగి ఫామ్ అందుకో" అని బాసిత్ అలీ తన యూట్యూబ్ ఛానల్‌లో హెచ్చరించాడు. అలాగే అంతర్జాతీయ టీ20ల నుంచి రోహిత్ , కోహ్లీ రిటైర్‌మెంట్ గురించి కూడా బాసిత్ అలీ మాట్లాడాడు. "టీ20 వరల్డ్ కప్ 2024ను భారత్ సొంతం చేసుకున్న తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించారు. ఇది మంచి నిర్ణయం. భారత్‌లో టాలెంట్ ఉన్న యువ క్రీడాకారులకు కొదవ లేదు. ఎప్పటికప్పుడు టీమ్ ఇండియా వారితో భర్తీ అవుతుంది. నిజానికి కోహ్లీ అంత తొందరగా టీ20లకు వీడ్కోలు పలుకుతాడని అనుకోలేదు" అని వ్యాఖ్యానించాడు.

## రికార్డులు తిరగరాసిన సాయి సుదర్శన్

**ఇంటర్నెట్ డెస్క్:** యువ సంచలనం సాయి సుదర్శన్ ఐపీఎల్ లో తన సత్తా చాటుతున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఓపెనర్‌గా అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 53 బంతుల్లో 82 పరుగులు సాధించాడు. అతడు తన ఇన్నింగ్స్‌లో ఎనిమిది ఫోర్లు, మూడు సిక్స్‌లు బాదాడు. గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 217 పరుగుల భారీ స్కోర్ చేయడంలో కీలకపాత్ర పోషించాడు. ఈసందర్భంగా మ్యాచ్ అనంతరం పిచ్ గురించి మాట్లాడాడు. 'పిచ్‌పై మొదట్లో బంతి కాస్త స్వింగ్ అయింది. కానీ తర్వాత బ్యాటింగ్‌కు అనుకూలంగా మారింది. మ్యాచ్ ఆరంభంలో జోఫ్రా ఆర్చర్ బంతులను ఆడటం కష్టంగా అనిపించింది. కానీ తర్వాత మేం పిచ్‌ను అర్థం చేసుకొని, దానికి అనుగుణంగా బ్యాటింగ్ చేశాం. మేం నిజానికి మరో 15 పరుగులు అదనంగా చేస్తాం అనుకున్నాం. అయినా మేం చేసింది మంచి స్కోరే' అని సాయిసుదర్శన్ అన్నాడు.

**రెండో అత్యధిక పరుగుల వీరుడు**

ఈ 81 పరుగుల ప్రదర్శనతో ఐపీఎల్‌లో 30 ఇన్నింగ్స్ తర్వాత అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా సాయి సుదర్శన్ నిలిచాడు.



ఇతడు 1307 పరుగులు చేయగా.. షాన్ మార్ష్ 1338 పరుగులతో మొదటిస్థానంలో ఉన్నాడు. క్రిస్ గేల్ (1141 పరుగులు) మూడో స్థానంలో, కేన్ విలియమ్సన్ (1096 పరుగులు) నాలుగో స్థానంలో, మ్యాథ్యూ హెడెన్ (1082 పరుగులు) అయిదో స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్‌లో వరుసగా అయిదుసార్లు 50ం స్కోర్లు చేసిన రికార్డు కూడా సాయి సుదర్శన్ పేరిటే ఉంది.

## శివాజీ పార్క్ గొడుగు వాకర్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** బుధవారం శివాజీ పార్క్ గొడుగు వాకర్స్ మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ వి ఎస్ పి వాల్తేర్ , సంయుక్తంగా, శివాజీ పార్క్ ఆవరణలో , ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు . ఇందులో ఫిజియోథెరపీ, విజన్ మరియు షుగర్, బిపి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఫిజియోథెరపీ డాక్టర్ పి. శ్రీరామ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ నిర్వహించబడింది. ఓమ్ని ఆర్కే వారి ఆధ్వర్యంలో మెడికల్ టెస్టు చేయబడును. వాసన్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో కళ్ళ గురించి టెస్టులు చేయడమైనది. ఈ కార్యక్రమమునకు 101 డిస్ట్రిక్ట్ గవర్నర్ అయిన కె ద్వారకానాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపు ప్రజలలో ఆరోగ్యంపై అవగాహన పెంచి తద్వారా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిరక్షణ పై శ్రద్ధ వహిస్తారు అని తెలియజేశారు. ప్రొఫెసర్ ఎన్. రామకృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమమునకు 101 డిస్టిక్ ఎలెక్ట్ గవర్నర్ మహేష్, లైన్స్ క్లబ్ గవర్నర్ ప్రొఫెసర్ ఎన్.వి.బి.ఎస్ఎస్ .ప్రసాద్, అధ్యక్షులు కే.శివరామకృష్ణ, కార్యదర్శి వి.సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ ఈ సందర్భంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఎం.నందకుమార్, జాలి వాకర్ అప్పలరాజు, కె.వి.రావు, దాదాపు 100 మంది పైగా యోగా మరియు వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

## కళ్ళ జబ్బులకు సత్వర వైద్యం అందించండి

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు సీతారాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** సెల్ ఫోన్ ప్రభావంతో నెలకొనే వివిధ కళ్ల జబ్బులకు గురయ్యే పిల్లలకు ప్రభుత్వ ప్రాంతీయ కళ్ళ ఆసుపత్రి వైద్యులు సత్వర వైద్యం అందేలా చర్యలను ముమ్మరం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సూచించారు.

గురువారం సీతమ్మపేటలో గల రెడ్నం సూర్య ప్రసాదరావు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.మీనాక్షి, ఇన్చార్జి ఆర్ఎంఒ వాసుపల్లి శ్రీలక్ష్మి ల నేతృత్వాన సందర్శించారు. ఈ ఏడాది జనవరిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలతో ఏర్పాటైన పిల్లల ప్రత్యేక ఓ.పి.చీటీల కేంద్రాన్ని, వైద్యుల తనిఖీ గదిని, పిల్లల శస్త్ర చికిత్సల వార్డులను పరిశీలించారు. పిల్లల ఓ.పి.ఎంత వస్తుంది,వారిని అక్కున చేర్చుకొని వైద్యం అందిస్తున్న తీరు తెన్నులను వైద్యులు,పారా మెడికల్ సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు,ప్రధానంగా పిల్లల కంటి వ్యాధులు ఏ రూపంలో వస్తున్నాయి,సెల్ ఫోన్ ప్రభావం ఎంత వరకు ఉందో వివరాలు రాబట్టారు.

అనంతరం సీతారాం మాట్లాడుతూ గతంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పిల్లల ఓ.పి,కళ్ళ పరీక్షల తనిఖీ గది,శస్త్ర చికిత్సల అనంతరం ప్రత్యేక వార్డు,బెడ్లు ఏర్పాటు చేయడం వల్ల చక్కని ఫలితాలు అందుతుండటం బాలల హక్కుల పరిరక్షణ విజయంగా భావిస్తున్నామని చెప్పారు,అలాగే ప్రధానంగా సెల్ ఫోన్ ప్రభావంతో ఓ పి ద్వారా వచ్చే పిల్లలకు త్వరిత గతిన వైద్యం అందించే విధంగా వైద్యులు చర్యలు చేపట్టాలని సూచించినట్టు తెలిపారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ఇంజనీరింగ్ క్రొత్త కోర్సులు ప్రారంభిస్తాం

### డైట్ చైర్మన్- దాడి రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు బి.టెక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఫేర్‌వెల్ ఫంక్షన్ ఘనంగా జరిగింది దాడి ఎడ్యుకేషనల్ చైర్మన్ దాడి రత్నాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించినారు. రత్నాకర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం లో జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూ ల లో కాగ్నిజెంట్ మల్టీనేషనల్ కంపెనీ కి ఈ డిపార్ట్మెంట్ నుంచి 35 మంది విద్యార్థిని విద్యార్థులు ఫైనల్ రౌండ్ కు ఎంపిక అయినందుకు డిపార్ట్మెంట్ కు అభినందనలు తెలియజేసారు. ప్రస్తుత ఈ పోటీ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్



మిషన్ లెర్నింగ్ కు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని అందుకునేందుకు మీరు సిద్ధంగా ఉండాలని, ఈ మూడు నెలల్లో విద్యార్థులకు కావలసిన మరిన్ని క్యాంపస్ సెలక్షన్ లు జరుగుతాయని ఇందులో భాగంగా మరిన్ని మల్టీ నేషనల్ కంపెనీలు మన కాలేజీకి వస్తాయని ఆ కంపెనీలలో మన విద్యార్థిని విద్యార్థులు అందరూ సెలెక్ట్ అయ్యి ఉన్నత ఉద్యోగాలు సంపాదించుకోవాలని కోరారు. ఈ 2025 సంవత్సరం నుంచి కొత్త కోర్సులు తీసుకున్నట్లు దానిలో భాగంగా (సి ఎస్ ఈ - ఎ ఐ) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, (ఈ సి ఎం) ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్ క్రొత్త కోర్సును ప్రారంభిస్తున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఎం విభాగాధిపతి డాక్టర్ ఏ వెంకటేశ్వరరావు , ఇనిస్టూట్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గణేష్ ప్రసాద్ రెడ్డి , అకాడమిక్ డీన్ కృష్ణ నాగ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించిన సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలలో భాగంగా 13 వ రోజు బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శివ కేశవులు అన్నమయ్య కోలాట సంస్థ ఏం సుజాత, పి గౌరీ, మల్కాపురం, వారి కీర్తనలు కోలాటాలు, చప్ప శివకుమార్ శిష్య బృందం విజయవాడ చిన్నారుల నృత్య గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎంఆర్ అధినేత మా వూరి వెంకటరమణ పద్మావతి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు కటకం లక్ష్మణరావు , బిళ్లపాటి కృష్ణ కుమార్ దాడి రాజేశ్వరి బోలిశెట్టి శ్రీనివాస్ అప్పికొండ గణేష్ , పాల్గొన్నారు. మావూ రి వెంకటరమణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు . మావూరి వెంకటరమణ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వామ్యం చేసిన శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్



భీమరశెట్టి రామ్కి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కళాకారులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మ పాత్రను చక్రవర్తి, సకల గోవింద్, గండేపల్లి మురళి పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com